

# ఇదినిజం

RNI Regd.No: APTEL/2012/45871

సాయంకాలం దినపత్రిక

పొట్టిశ్రీరాములు నెల్లూరు | సంపుటి : 19 సంచిక: 219 | ఎడిటర్: మాదాల వెంకటశేషగిరి | ఆదివారం 19, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 వెల: 02

### జగన్ హయాంలో పేదలకు..

# అన్నం లేకుండా చేశారు

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

తూర్పుగోదావరి జిల్లా, ఏప్రిల్ 18 (ఇదినిజం ప్రతినిధి): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేసి, పేదలకు అన్నం లేకుండా చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గొడ్డలి పార్టీ ఉందని.. పేదల సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడానికి జగన్ అండ్ కోకు మనసొప్పదని విమర్శించారు. పేదలకు అన్నం పెట్టలేని పార్టీలు ఉన్నా ఒక్కటే.. లేకపోయినా ఒక్కటేనని ఆగ్రహించారు. వైసీపీ అధికారంలోకి వస్తే అందరినీ నరుకుతామని, నరబలి ఇస్తామని ఆ పార్టీ శ్రేణులు అంటున్నాయని దుయ్యబట్టారు. ఇక్కడ ఉన్నది 1995 సీబీఎన్.. ఆ గొడ్డలి పార్టీ ఆగడాలను సాగనివ్వనని సీఎం హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా శనివారం నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉంది..

మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును మోదీ 2023లో తీసుకు వచ్చారు..



మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే తనకు బాధ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

స్థానిక ఎన్నికల్లో ఎన్టీఆర్ రిజర్వేషన్లు కల్పించారు...

మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, సమాన ఆస్తి హక్కును దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు కల్పించారని ఉద్ఘాటించారు. ఏపీ డ్వాక్రా మహిళలు దేశ వ్యాప్తంగా నెంబర్ వన్‌గా పనిచేస్తున్నారని ప్రశంసించారు. వరకట్న సమస్య పోయిందని చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలే భర్త కంటే ఎక్కువ సంపాదిస్తున్నారంటే, అది ఆడబిడ్డల శక్తి అని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అనుకుని ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యేదని.. కానీ ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఈ నాటిది కాదని చెప్పుకొచ్చారు.

### ప్రతిపక్షాలు చాలా పెద్ద తప్పు చేశాయ్..

#### మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ



ఢిల్లీ, ఇదినిజం :మహిళా రిజర్వేషన్లకు సంబంధించి కేంద్రం లోక్‌సభ లో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. బిల్లు విషయంలో విపక్షాలు చాలా పెద్ద తప్పు చేశాయని, అందుకు జీవితాంతం చింతిస్తాయని అన్నారు. ప్రధాని అధ్యక్షతన ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం కేంద్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో ప్రధాని మోదీ విపక్షాలపై తీవ్ర విమర్శలు చేశారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని అన్నారు. అందుకు వారు భారీ మూల్యం చెల్లించక తప్పదని వ్యాఖ్యానించారు. బిల్లును వ్యతిరేకించి దాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే ఆ బిల్లుకు మద్దతుగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు పోలయ్యాయి. భారత రాజ్యాంగం ప్రకారం ఒక రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ ఉండాలి. ఆ ప్రకారం బిల్లుకు మద్దతుగా మరో 62 ఓట్లు (మొత్తం 360 ఓట్లు) పోల్ కావాల్సి ఉండే. కానీ అలా జరగలేదు. కేవలం 230 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. దాంతో బిల్లు వీగిపోయింది.

### పేదలకు నాణ్యమైన భోజనమే

# అన్న క్యాంటీన్ల లక్ష్యం: అనిత

అనకాపల్లి జిల్లా, ఏప్రిల్ 18 (ఇదినిజం ప్రతినిధి):: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేశారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు నాణ్యమైన భోజనం పెట్టడమే అన్న క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశమని వ్యాఖ్యానించారు. వైసీపీ హయాంలో జగన్ రెడ్డి అన్న క్యాంటీన్లను కూడా రద్దు చేశారని ప్రస్తావించారు. పేదలకు భోజనాన్ని దూరం చేశారని ధ్వజమెత్తారు. శనివారం పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి అనిత పర్యటించారు. పాయకరావుపేట పట్టణంలో రూ. 61లక్షలతోఏర్పాటుచేసినఅన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు.

ప్రతిష్ఠాత్మకంగా అన్న క్యాంటీన్లు..

స్థానికులతో కలిసి అనిత భోజనం చేశారు. భోజనాలు ఏలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. పాయకరావుపేట పట్టణంలో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని పేర్కొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి అడ్డరోడ్డు సమీపంలో మరో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని మాటిచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.



సరయ్య చెరువును అభివృద్ధి చేస్తాం..

అనంతరం, పాయకరావుపేటలో సరయ్య చెరువు వద్ద స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. జలం - జీవం నినాదంతో చెత్త తొలగించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. సరయ్య చెరువును అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. సరయ్య చెరువును శుభ్రం చేసి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని అధికారులను హోంమంత్రి అనిత ఆదేశించారు.

### మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం అవసరం: స్పీకర్ అయ్యన్న



అమరావతి, (ఇదినిజం ప్రతినిధి):లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు విచారం వ్యక్తం చేశారు. ఈ పరిణామం దురదృష్టకరమని, మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించే ప్రయత్నానికి ఇదో ఎదురుదెబ్బ అని ఆయన అభిప్రాయపడ్డారు. 'లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడం దురదృష్టకరం. ప్రతిపక్షాలు ఈ బిల్లును వ్యతిరేకించడం దారుణం. రాజకీయాల్లో మహిళలను ప్రోత్సహించాలని ఎన్టీఆర్ నాంది పలికారు. పురుషుల కంటే మహిళలే రాజకీయాల్లో గొప్పగా రాణిస్తారు. ప్రతి విషయాన్ని రాజకీయం చేయకూడదు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం ఎంతో అవసరం. రాబోయే రోజుల్లోనైనా మహిళా బిల్లు గెలుస్తుందని ఆశిస్తున్నాను' అని సభాపతి అన్నారు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా మరోసారి ఎన్నికైన హరివంశ్ నారాయణ్ సింగ్‌కు స్పీకర్ అయ్యన్న అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆయనకు అభినందనలు తెలుపుతూ స్పీకర్ ఓ అధికారిక లేఖ రాశారు. హరివంశ్ నియామకం పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. ఆయన తన అనుభవంతో రాజ్యసభ హుందాతనాన్ని మరింత పెంచుతారని స్పీకర్ అభిప్రాయపడ్డారు.

### రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: అచ్చెన్నాయుడు



అమరావతి, ఏప్రిల్ 18 (ఇదినిజం ప్రతినిధి):రాష్ట్ర రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన అచ్చెన్నాయుడు.. రాష్ట్రంలో రైతుల సమస్యలను వివరంగా తెలిపారు. రాష్ట్రంలో శనగల సాగు, ఉత్పత్తి గణనీయంగా పెరిగిన విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. శనగల కొనుగోలు లక్ష్యాన్ని పెంచాలని కేంద్రాన్ని కోరారు. పీఎస్ఎస్ స్కీం కింద అదనంగా 15,000 మెట్రిక్ టన్నుల శనగలు కొనుగోలు చేయడానికి కేంద్రం తక్షణమే అనుమతి ఇవ్వాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో మొత్తం 7,13,000 మెట్రిక్ టన్నుల శనగ ఉత్పత్తి జరిగినట్లు కేంద్రానికి తెలిపిన మంత్రి.. ఇప్పటివరకు 94,500 మెట్రిక్ టన్నుల శనగలు కొనుగోలు పూర్తి చేసినట్లు వివరించారు. కొనుగోలు లక్ష్యాన్ని 1,78,250 మెట్రిక్ టన్నులకు పెంచాలని కోరారు.

# నిడదవోలు - దువ్వాడ మధ్య మూడు, నాలుగు రైల్వేలైన్ల నిర్మాణానికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్

ఢిల్లీ, ఏప్రిల్ 18 (ఇదినిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర రైల్వేశాఖ ఒక భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అత్యంత రద్దీగా ఉండే చెన్నై - హౌరా ప్రధాన మార్గంలో భాగంగా, నిడదవోలు నుంచి దువ్వాడ వరకు మూడు, నాలుగో రైల్వేలైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామిక ప్రగతికి ఊపిరిపోస్తుందని భావిస్తున్నారు.

ప్రాజెక్టు అంచనాలు..

ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక గణాంకాలు ఈ విధంగా ఉన్నాయి. మొత్తం 198 కిలోమీటర్ల నిర్మాణానికి రూ. 9889 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. లక్ష్యం: క్వాడ్రూప్లింగ్ (నాలుగు లైన్ల నిర్మాణం) ద్వారా రైళ్ల రద్దీని తగ్గించడం. కవర్ చేసే జిల్లాలు: తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం. పోర్టుల అనుసంధానం, పారిశ్రామికాభివృద్ధి..తూర్పు తీరంలో ఉన్న ప్రధాన ఓడరేవులను ఈ రైల్వే లైన్ అనుసంధానిస్తుంది. దీనివల్ల ఎగుమతులు, దిగుమతులు సులభతరం అవుతాయి.

ప్రధాన పోర్టులు..

విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం పోర్టులకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుంది. ప్రస్తుతం ఉన్న సరుకు రవాణా సామర్థ్యం సుమారు 29.04 మెట్రిక్ టన్నుల మేర



పెరుగుతుందని కేంద్ర రైల్వేశాఖ అంచనా వేసింది. బొగ్గు, సిమెంట్, ఇనుము, ఉక్కు, రసాయనిక ఎరువులు, ఆహార ధాన్యాలు, బాక్సైట్ వంటి సరుకుల రవాణా రెట్టింపు కానుంది.

మౌలిక సదుపాయాలు అద్భుతం..

ఈ ప్రాజెక్టులో భాగంగా అత్యాధునిక ఇంజనీరింగ్ పనులు జరగనున్నాయి. గోదావరి నదిపై 4.3 కిలోమీటర్ల పొడవైన భారీ రైల్వే వంతెనను నిర్మించనున్నారు. 2.67 కిలోమీటర్ల వయాడక్ట్, 3 ప్రధాన బైపాస్ లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. కొత్త అలైన్‌మెంట్ వల్ల ప్రస్తుత మార్గం కంటే దూరం సుమారు 8 కిలోమీటర్లు తగ్గుతుంది, ఇది ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తుంది.

పర్యాటక, ఆధ్యాత్మిక రంగానికి ప్రయోజనం..

ఈ మార్గంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ప్రయాణికుల రాకపోకలు సులభతరం అవుతాయి. అన్నవరం (సత్యనారాయణ స్వామి ఆలయం), అంతర్వేది (లక్ష్మీనరసింహ స్వామి ఆలయం), ద్రాక్షారామం (పంచారామ క్షేత్రం) వెళ్లడానికి సులువుగా ఉంటుంది.

ఈనిజం
RNI Regd.No: APTEL/2012/45871
సాయంకాలం దినపత్రిక

## సంపాదకీయం

ఆదివారం 19, ఏప్రిల్2026

# బెంగాల్‌లో విజయంకోసం ముస్లిం ఓట్ల తొలగింపు

గత పది నెలలుగా దేశంలోని పలు రాష్ట్రాలలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అక్కడి పౌరుల ఓటు హక్కును హరించి వేస్తున్నది. నాలుగు నెలల కింద పశ్చిమబెంగాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ మొదలైంది. ఎస్ఐఆర్ కంటే ముందు పశ్చిమబెంగాల్ మొత్తం ఓటర్లు 7.66 కోట్లు. తొలి విడత ఎస్ఐఆర్ తర్వాత 16 డిసెంబర్ 2025న ఎన్నికల సంఘం తొలి ముసాయిదా జాబితాను విడుదల చేసింది. ఈ జాబితా విడుదల తర్వాత 58 లక్షల మంది తమ ఓట్లను కోల్పోయారు. ఎన్యుమరేషన్ ఫారం సరైన సమయంలో అందక, సరియైన ధ్రువపత్రాలు సమర్పించడానికి సమయం సరిపోక, 2003 ఓటరు లిస్టులో పూర్వీకుల పేరు మ్యాచ్ కాక... ఇలాంటి కారణాలతో వీరంతా ఓట్లు కోల్పోయారు. వీరందరూ బూత్ లెవెల్‌లో ఎన్నికల అధికారి ముందు హియరింగ్‌కు హాజరై ఎన్యుమరేషన్ ఫారంతో పాటు సరైన ధ్రువపత్రాలు సమర్పించారు. ఏప్రిల్ 6, 2026న ఎన్నికల కమిషన్ తుది జాబితాను ప్రకటించింది. ఈ తుది జాబితాలో మొత్తం ఏకంగా 91 లక్షలమంది తమ ఓట్లను కోల్పోయారు. ఈ భారీ సంఖ్య దేశంలోని ప్రజాస్వామికవాదులకు ఆందోళన కలిగిస్తున్నది. ఈ 91 లక్షల ఓట్లలో 27 లక్షల ఓటర్లను 'లాజికల్ డిస్క్రిపెన్సీ' (తార్కిక వ్యత్యాసాలు) కేటగిరీ కింద చేర్చారు. బెంగాల్ మొత్తం ఓటర్లలో వీరు దాదాపు 5 శాతం. వీరికి అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో అప్పీలు చేసుకోవడానికి ఎన్నికల సంఘం కేవలం రెండు రోజుల సమయం మాత్రమే ఇచ్చింది. అది కూడా సుప్రీంకోర్టు ఆదేశాలతోనే ఇచ్చింది. రెండు రోజులలో వీరు తమ పౌరసత్వాన్ని నిరూపించుకొని, ఓటు హక్కును ఎలా సాధించుకొంటారు? పశ్చిమబెంగాల్‌లో ఏప్రిల్ 23న జరిగే తొలి విడత ఎన్నికల్లో వీరు ఓటు వేయడం అసాధ్యం. పశ్చిమబెంగాల్‌లో ఎలాగైనా గెలవాలని బీజేపీ చేస్తున్న కుయుక్తులకు ఇది నిదర్శనమని, ఎన్నికల సంఘం బీజేపీ ఏజెంటుగా మారిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో పాటు పలువురు రాజకీయ విశ్లేషకులు తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. 'లాజికల్ డిస్క్రిపెన్సీ' కేటగిరీ కింద ఓట్లు కోల్పోయిన 27 లక్షలలో మెజార్టీ ఓటర్లు ముస్లింలు ఉన్నారనేది రాజకీయ విశ్లేషకుల అంచనా. పశ్చిమబెంగాల్ మొత్తం జనాభాలో ముస్లింలు 30శాతం. వీరంతా తృణమూల్ కాంగ్రెస్ ఓటు బ్యాంకు. వీరి ఓట్లు బీజేపీకి వచ్చే అవకాశం లేదు. కాబట్టి వీరిని లక్ష్యంగా చేసుకున్నారనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా ముస్లింలు మెజారిటీగా ఉన్న ముర్షిదాబాద్, మాల్దా తదితర నాలుగు జిల్లాల్లో భారీగా ముస్లింల ఓట్లను తొలగించారు. నందిగ్రామ్ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లు 26 శాతం. ఆ నియోజకవర్గంలో తొలగించిన ఓట్లలో 95 శాతం ఓట్లు ముస్లింలవే. 2021లో మమతా బెనర్జీ అక్కడి నుంచి పోటీ చేసి 1956 ఓట్ల స్వల్ప మెజారిటీతో ఓడిపోయారు. అక్కడ బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి గెలిచారు. ఈ నియోజకవర్గం బంగ్లాదేశ్ బార్డర్‌లో కూడా లేదు. అయినా ఇంత భారీగా ముస్లింల ఓట్లు తొలగించడం, ఎస్ఐఆర్ ప్రక్రియలో కొన్ని వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారన్న అనుమానానికి బలం చేకూరుస్తున్నది. ఎస్ఐఆర్ వల్ల కేవలం ముస్లింల ఓట్లే కాదు, పేదలు ముఖ్యంగా మహిళలు, ప్రముఖుల ఓట్లు కూడా గల్లంతవుతున్నాయి. గత ఏడాది జూలై 10 నుంచి సుప్రీంకోర్టులో ఎస్ఐఆర్ ప్రక్రియపై విచారణ జరుగుతున్నది. జనవరి 2026లో విచారణలు ముగిశాయి. కానీ నేటికీ ఎస్ఐఆర్ ప్రక్రియ రాజ్యాంగ నిబంధనలకు లోబడి జరుగుతున్నదా లేదా అన్నది సుప్రీంకోర్టు తేల్చలేదు. దీంతో కోట్లాదిమంది పౌరుల ఓటు హక్కు ప్రమాదంలో పడుతున్నది. ఇక పౌరుల ఓటు హక్కును ఎవరు కాపాడగలరు? అందుకే తెలంగాణలో జరిగే ఎస్ఐఆర్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపీయేతర పార్టీలు, పౌరసమాజం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

# భయపడుతూ బతకాల్సిన అవసరం లేదు!




'మనం బతకడానికి ఇక్కడకు వచ్చాం. అనవసరమైన వివాదాలు మనకు అక్కర్లేదు. ఎవరైనా ఒక మాట అన్నా కూడా సర్దుకుపోదాం. అవమానించినా పర్లేదు. నలుగురి కంట్లో పడకుండా రోజులు గడిపేద్దాం' వంటి సర్దుబాటు ధోరణి అమెరికాలో ఉంటున్న ఎన్నారై కమ్యూనిటీలో ఇటీవలి కాలంలో బాగా పెరుగుతోంది. అమెరికాలో నివసించే ప్రతి ఒక్కరికీ చట్టపరమైన రక్షణ పకడ్బందీగా ఉంటుంది. ఈ నేలపై నివసించే వారికి నిర్దిష్టమైన హక్కులను ఇక్కడి చట్టాలు కల్పిస్తాయి. కానీ ఎన్నారై భారతీయ సమాజం అంత దూరం ఆలోచించడం లేదు. 'హేట్ కల్చర్' పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో దానికి వ్యతిరేకంగా పోరాడడం కంటే, మనం ఓరిమితో ఉంటే చాలు అనుకుంటోంది. కొన్ని సందర్భాల్లో అవసరాన్ని మించిన ఈ పరిమితవాదం మనవారి జీవనశైలిగా మారుతోంది. సోషల్ మీడియా విశృంఖలత మితిమీరుతున్న వర్తమానంలో ఒకరి ఘనతను, సౌశీల్యాన్ని తెలియజెప్పే పోస్టులకంటె.. ఒకరిపట్ల విద్వేషాన్ని, విషాన్ని కక్కే పోస్టులే వేగంగా వ్యాపిస్తుంటాయి. అవే ఎక్కువమందిని ప్రభావితం చేస్తున్నాయి. 'ల్యాండ్ ఆఫ్ ఆపర్చునిటీస్'గా అమెరికాను అభివర్ణిస్తుంటారు. అలాంటి నేలమీద ఇటీవలి కాలంలో సోషల్ మీడియా తాకిడికి అనేక మార్పులు జరుగుతున్నాయి. ఇతర దేశాల నుంచి ఇక్కడకు వచ్చిన వారిని ద్వేషించడం పెరుగుతోంది. భారతీయులు, ప్రత్యేకించి తెలుగువారు ఇలాంటి పరిణామాల బారిన పడుతున్నారు. అమెరికాలోని నేషనల్ కంటాజియన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌సిఆర్ఐ) 2026 నివేదిక ప్రకారం.. 2025లో 'ఎక్స్' సోషల్ మీడియా వేదికగా వచ్చిన భారత వ్యతిరేక పోస్టులకు వెల్లువెత్తిన వీక్షణలు 300 మిలియన్లకు పైమాటే! 2024తో పోల్చినప్పుడు 2025లో ఎక్స్‌లో భారత వ్యతిరేకతతో విద్వేషం వెదజల్లుతున్న పోస్టులు మూడు రెట్లు పెరిగాయి. ఒక ఏడాదిలో సుమారు 14వేల యునిక్ అకౌంట్స్ నుంచి 24,674 భారత వ్యతిరేక పోస్టులు వ్యాపించాయి. కార్నెగీ 2026 సర్వే ప్రకారం.. 48శాతం భారతీయ అమెరికన్లు సోషల్ మీడియాలో తరచుగా జాతి వివక్షతో కూడిన పోస్టులను ఎదుర్కోవాల్సి వస్తోంది. 2025 ప్రారంభం నుంచి కూడా భారతీయ అమెరికన్లలో ప్రతి నలుగురిలో ఒకరు నిందల పాలవుతున్నారు. 31శాతం మంది భారతీయ అమెరికన్లు ఆన్‌లైన్‌లో రాజకీయాల గురించి మాట్లాడడానికి భయపడుతున్నారు. 19 శాతం బహిరంగంగా భారతీయ వస్త్రాలను ధరించడానికి సంకోచిస్తున్నారు. సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న ద్వేషం మాత్రమే కాదు. పోలీసులు తమను రోడ్డు మీద ఆపినా, ప్రశ్నించినా వణికిపోయే పరిస్థితి ప్రస్తుతం ఉంది. యుద్ధం నేపథ్యంలో అమెరికాలో గ్యాలన్ పెట్రోల్ ధర ఒక డాలరు పెరిగింది. దీంతో అన్ని నిత్యావసరాల ధరలు సహజంగానే పెరిగాయి. మొత్తం అమెరికా పౌరజీవనంపై యుద్ధం తాలూకు ప్రభావం గణనీయంగా ఉంది. అందుకే యుద్ధవ్యతిరేక నిరసనలు మిన్నంటాయి. అయితే, ఆ నిరసనల్లో భారతీయుల పాత్ర మనకు కనిపించదు. సోషల్ మీడియాలో విద్వేషం గురించి గానీ, అమెరికాలో ఎదురయ్యే ఇతరత్రా అవమానాల గురించి గానీ సర్దుబాటు ధోరణితో ఉండాల్సిన అవసరం లేదు. అమెరికన్ చట్టాలు ప్రతి ఒక్కరికీ అందించే రక్షణ గురించి భారతీయులందరికీ అవగాహన కల్పించడానికి ప్రత్యేక కృషి జరుగుతోంది. ఇండియన్ అమెరికన్ అడ్వొకసీ కౌన్సిల్ ఆధ్వర్యంలో 'మీ హక్కులను తెలుసుకోండి' పేరుతో హక్కుల వివరాలను ప్రచురించి అందరికీ అవగాహన కల్పిస్తున్నారు. ఇమిగ్రేషన్ స్టేటస్ ఏ దశకు చెందినదైనా సరే.. అమెరికాలో ఉండే ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించే అమెరికన్ రాజ్యాంగ సవరణల గురించిన అనేక వివరాలు ఇందులో పొందుపరిచారు. వాక్‌స్వాతంత్ర్యం నుంచి, నచ్చిన మతాల్ని విశ్వాసాల్ని అనుసరించడం వరకు, పోలీసులు ఇంటిమీదకు వస్తే వారంటు గానీ, మీ అనుమతి గానీ లేకుండా సోదాలు చేయలేరని తెలియజెప్పే హక్కుల వరకు అనేక రాజ్యాంగ సవరణల వివరాలు ఇందులో ఉన్నాయి. అమెరికాలోని ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) అధికారులు ప్రశ్నించినప్పుడు ధైర్యంగా ఉండడం, అలాంటి సందర్భాల్లో వర్తించే రక్షణ, హక్కుల గురించి ఇందులో తెలిపారు. ఫెడరల్ లేదా స్టేట్ జడ్జి సంతకంతో కూడిన వారంటు ఉంటే తప్ప.. ఐసీఈ అధికారులు వచ్చినప్పుడు తలుపు తెరవాల్సిన అవసరం కూడా లేదనే ప్రాథమిక విషయాలపై కూడా అవగాహన కల్పిస్తున్నారు. అదే సమయంలో భౌతికంగా అడ్డుకోకూడదని, ఆయా సందర్భాలను వీడియో రికార్డు చేసి ఉంచుకోవచ్చునని చెబుతున్నారు. సోషల్ మీడియా విద్వేషానికి గురయ్యే బెడదను గురించి కూడా ఈ అడ్వొకసీ కౌన్సిల్ ప్రస్తావిస్తూ, వాటిని తేదీలు, సమయంతో సహా దాచుకోవాలని.. ఫొటోలు, స్క్రీన్‌షాట్‌లు, వీడియోలు, అన్నీ భద్రపరచడం మేలని చెబుతోంది. ఏది హేట్ క్రైమ్ కిందకు వస్తుందో స్పష్టత లేకపోయినా, పోలీసులకు ఫిర్యాదు చేయడం మంచిదని, అలాగే స్క్రీన్ షాట్లు వంటివి తీసినప్పుడు వాటిని క్రాప్ చేయకుండా ఒరిజినల్స్ గానే భద్రపరచాలని సూచించారు. అంతర్జాలంలో వెల్లువెత్తే విద్వేషాన్ని కూడా స్క్రీన్‌షాట్‌లుగా దాచడం మంచిదని చెబుతున్నారు. ఆయా సోషల్ మీడియా హ్యాండిల్స్‌కు కూడా ఫిర్యాదు చేయాలి. విద్వేష పోస్టుల్లో భాగంగా ఏవైనా హెచ్చరికలు వస్తే, వెంటనే స్థానిక పోలీసులకు, ఎఫ్‌బీఐ వంటి సంస్థలకు ఫిర్యాదు చేయాలి. అమెరికాలోని భారతీయ సమాజం ప్రాథమికంగా గుర్తుంచుకోవాల్సిన విషయం.. 'మనం ఈ దేశంలో ఉన్నప్పుడు ఈ దేశ చట్టాలను, నిబంధనలను గౌరవిస్తూ జీవనం సాగించాలి' అని. అందుకోసం ఈ తరహా 'పరిమితవాదా'న్ని ఆశ్రయించడం తప్పు కాకపోవచ్చు. కానీ, అవమానాలు, ఇబ్బందులు ఎదురైనా కూడా భయంతో బతకాల్సిన అవసరం లేదు.

**కృష్ణమోహన్ దాసరి**

# లెబనాన్ పశ్చిమాసియా శత్రుత్వాల సమిధ

కొన్ని దేశాలు నిజంగా దురదృష్టకరమైనవి. భౌగోళిక స్థానం, జాతుల సమ్మేళన సమాజం లేదా వ్యూహాత్మక వనరుల దృష్ట్యా అవి భౌగోళిక రాజకీయ విరోధాలు, పరోక్ష యుద్ధాలకు నెలవులై దుర్విధి పాలవుతున్నాయి. బలహీన రాజ్య వ్యవస్థ, రాజ్యంలో రాజ్యంగా పని చేస్తూ తరచూ విదేశీ ప్రభుత్వాల ఆర్థిక, ఆయుధ అండదండలతో కొనసాగుతున్న శక్తిమంతమైన మిలీషియాలు, పదే పదే విదేశీ సైనిక జోక్యాలతో అతలాకుతలం కావడం ఈ దురదృష్టకర దేశాల నిరంతర చరిత్ర. అటువంటి దౌర్భాగ్య, విషాదకర చరిత్రకు ఒక ప్రామాణిక ఉదాహరణగా నిలిచే దేశం అఫ్ఘానిస్థాన్. 19వ శతాబ్ది గ్రేట్ గేమ్, 20వ శతాబ్ది ప్రచ్ఛన్న యుద్ధం, 21వ శతాబ్ది సెప్టెంబర్ 11 ఉగ్రవాద దాడుల అనంతరం విదేశీ సైనిక జోక్యాలు అఫ్ఘాన్ చరిత్రను రక్తసిక్తం చేశాయి. ద్వితీయ కాంగో యుద్ధం ఆఫ్రికా ప్రపంచ యుద్ధంగా సుప్రసిద్ధమయింది. సిరియన్ అంతర్యుద్ధంలో అనేక దేశాల ప్రమేయం ఉన్నది. అమెరికా, రష్యా, ఇరాన్, తుర్కియేలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానే ఆ పశ్చిమాసియా దేశ ప్రస్తుత పరిస్థితికి కారణమయ్యాయి. ప్రాంతాలు వేరు కావచ్చు, వాటి దురదృష్ట గాథల తీరూ తెన్నూ ఒకటే: స్థానిక సంఘర్షణలను ప్రోత్సహించడం, సొంత ప్రయోజనాలకు వాటిని ఉపయోగించుకోవడం, అగ్రరాజ్యాల లక్ష్యాలకు అనుగుణంగా ఆ ఘర్షణలు సుదీర్ఘంగా కొనసాగేలా చేయడం. ఇలాంటి దురదృష్టకర చరిత్ర ఉన్న దేశాల జాబితాలో లెబనాన్‌కు ఒక శాశ్వత స్థానం ఉన్నది. చాలా ఇటీవల తన పొరుగు దేశం సైనిక దాడులకు గురైన, ఇంకా వాటిని చవి చూస్తూనే ఉన్న దేశమది. ఆ పొరుగు దేశం ఇజ్రాయెల్. గత యాభై సంవత్సరాలలో ఈ దేశం లెబనాన్‌ను ఆక్రమించుకోవడం లేదా తీవ్ర విధ్వంసానికి గురిచేయడం ఇది అక్షరాలా ఏడవసారి. అమెరికా--ఇరాన్ మధ్య కాల్పుల విరమణ జరిగినప్పటికీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ సైనిక దాడులు కొనసాగాయి. వాటిని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశాడు. ఇరాన్ అండదండలు అన్ని విధాలా ఉన్న మిలిటెంట్ గ్రూప్ హెజ్బొల్లాను లెబనాన్ నుంచి పూర్తిగా తుడిచిపెట్టడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ దాడులకు పూనుకున్నది. ఇజ్రాయెల్ దురాగతానికి 2000 మందికి పైగా లెబనీస్ ప్రజలు మరణించారు. పది లక్షల మందికి పైగా పూర్తిగా నిరాశ్రయులయ్యారు. లెబనాన్ దురదృష్టం అంతులేనిది. మానవతనే అది పరిహసిస్తోంది. పశ్చిమాసియాలోని కొద్ది ప్రజాస్వామ్య సమాజాలలో అది ప్రముఖమైనది. ఇతర దేశాల యుద్ధాలకు పదే పదే నెలవు అవుతున్న విషాద భూమి. తాను కారణం కాని ఆ ఘర్షణలు ఒక నిర్ణయాత్మక ముగింపునకు రావడం అరుదు; ఘర్షణలు ఆగుతాయి--తాత్కాలికంగా; మిలీషియాలు యథావిధిగా సాయుధ బలోపేతమవుతాయి; రాజ్య వ్యవస్థ బలహీనమవుతుంది. ఘర్షణలను నిలిపివేస్తారు కానీ పరిష్కరించరు. ఈ ఎడతెగని వాస్తవాలు లెబనాన్ విషాదాన్ని మరింత దుర్భరం చేస్తున్నాయి. ఒట్టోమన్ సామ్రాజ్య శిథిలాల నుంచి 1920లో లెబనాన్ ప్రభవించింది. శతాబ్దానికి పైగా మనుగడలో ఆ గడ్డపై శాంతి వర్ధిల్లిన కాలం చాలా అరుదు. లెబనాన్ చరిత్రలో శాంతి సౌభాగ్యాలు ఏమాత్రమన్నా వర్ధిల్లడమనేది 1950లు, 1960ల్లో మాత్రమే జరిగింది. ఆ దశాబ్దాలకు ముందు, తరువాత ఈ దురదృష్టకర దేశం యుద్ధం, అంతర్యుద్ధం, 'యుద్ధమూ లేని, శాంతీలేని' అల్లకల్లోల పరిస్థితుల మధ్య అల్లాడిపోతూనే ఉంది. నిరంతర అస్థిరత పెట్టుబడులను నిరోధించింది, విదేశీ సహాయాన్ని ఎంతకూ అరకొరగా ఉంచివేసింది. ఫలితంగా రుణ భారం భరించలేని రీతికి పెరిగిపోయింది. 1982 లెబనాన్ యుద్ధం అనంతరం హెజ్బొల్లా, ఇరాన్, ఇజ్రాయెల్‌లు నిరవధికంగా రగిలిస్తున్న సంక్షోభం ఇజ్రాయెల్ తాజా విధ్వంసక దాడులతో మరింతగా విషమించింది. లెబనాన్ దక్షిణ ప్రాంతాల నుంచి పాలస్తీనా విమోచన సంస్థ (పీఎల్ఓ)ను గెంటివేసేందుకు నాలుగున్నర దశాబ్దాల క్రితం ఇజ్రాయెల్ ఆక్రమించుకున్నది. 1982కు పూర్వం కూడా ఇజ్రాయెల్--పాలస్తీనియన్ ఘర్షణల కారణంగానే కాకుండా విస్తృత అరబ్--ఇజ్రాయెలీ విరోధాల వల్ల కూడా లెబనాన్ పరోక్ష యుద్ధాలకు నెలవుగా నలిగిపోయింది. పాలస్తీనా విమోచన సంస్థకు మద్దతునిచ్చిన సిరియా, లెబనాన్‌లో రాజ్యంలో రాజ్యంగా పీఎల్ఓ సువ్యవస్థితమయ్యేందుకు అన్ని విధాలా తోడ్పడింది. అరబ్ దేశాల మధ్య శత్రుత్వాల కారణంగా సద్దాం హుస్సేన్ నేతృత్వంలోని ఇరాక్, హఫేజ్ అల్--అస్సద్ నేతృత్వంలోని సిరియా పరస్పరం పొసగని మిలీషియాలకు పోటీపడి మద్దతునివ్వడంతో లెబనాన్‌లో పరిస్థితులు రావణకాష్ఠంలా పరిణవించాయి. లెబనాన్‌లో ఈ ఎడతెగని సంక్షోభానికి ఒక కారణం ఆ దేశంలోని సంక్లిష్ట సామాజిక వ్యవస్థే అని చెప్పవచ్చు. లెబనాన్ సమాజంలో కేథలిక్కులు అయిన మారోనైట్లతో పాటు క్రైస్తవ మతంలోని అన్ని శాఖల వారూ ఉన్నారు. వారితో పాటు సున్నీలు, షియాలు, పాలస్తీనియన్లు ఇంకా డ్రూజ్‌లు ఉన్నారు. అధికారానికి, ఇతర ప్రయోజనాలు సాధించుకోవడానికి ఈ మత బృందాల మధ్య పోటీ, పోరాటాలే 1975 నుంచి 1990దాకా సాగిన అంతర్యుద్ధానికి దారితీశాయి. బాహ్య జోక్యాలు ఈ సామాజిక చీలికలను సృష్టించనప్పటికీ వాటిని మరింత తీవ్రతరం చేశాయి. 'సిరియాలోని లౌకికవాద బాతిస్ట్ ప్రభుత్వం హెజ్బొల్లాను ఒక బలమైన శక్తిగా ప్రభవింపజేయడంలో ఇరాన్‌కు తోడ్పడింది... లెబనాన్‌లో ఇజ్రాయెల్‌కు అనుకూలంగా ఉన్న రాజకీయపక్షం మారోనైట్ క్రైస్తవుల నాయకత్వంలోనిది. అది 1930ల్లో జర్మన్ నాజీలు, ఇటాలియన్ ఫాసిస్టుల స్ఫూర్తితో ఏర్పడిన పార్టీ' అని లెబనీస్ వ్యవహారాల అధ్యయనవేత్త ఒకరు పేర్కొన్నారు. 1982--2000 సంవత్సరాల మధ్య దక్షిణ లెబనాన్‌లో చోటు చేసుకున్న ఘర్షణల్లో ఇజ్రాయెల్‌కు ప్రధాన విరోధిగా హెజ్బొల్లా ఆవిర్భవించింది. 2000 సంవత్సరంలో దక్షిణ లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ ఉపసంహరణ హెజ్బొల్లా విజయంగా అందరూ భావించారు. 2006 లెబనాన్ యుద్ధం తరువాత హెజ్బొల్లా ముఖ్యంగా దక్షిణ లెబనాన్‌లో మహా శక్తిమంతమైన సాయుధ బృందంగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన సాయుధ ప్రభుత్వేతర శక్తులలో ఒకటిగా పేరు పొందింది. తదాది ఇరాన్ 'ఫార్వర్డ్ డిఫెన్స్' (దేశం లోపల నుంచి రక్షించుకోవడానికి బదులుగా, సరిహద్దుల ఆవల నుంచి శత్రుదాడులను ఎదుర్కొనే సైనిక లేదా సైబర్ సెక్యూరిటీ వ్యూహం)లో ఒక ప్రధాన భాగంగా ఉంటోంది. లెబనీస్ రాజ్యవ్యవస్థను హెజ్బొల్లా ఒక క్రమ పద్ధతిలో బలహీనపరిచింది. కొనసాగుతున్న ఘర్షణల నుంచి బాగా లబ్ధి పొందింది. ఒక ప్రతిఘటన శక్తిగా పటిష్ఠమయింది. ఒక విదేశీ ప్రభుత్వ మద్దతు ఉన్న, దేశాన్ని అస్థిరపరిచే శక్తిగా హెజ్బొల్లాను చాలా మంది లెబనీస్ ప్రజలు భావిస్తున్నట్టు ఇటీవల ఒక సర్వేలో వెల్లడయింది.

**సప్తర్షి బసాక్**

RNI Regd.No: APTEL/2012/45871
ఇదినిజం
సాయంకాలం దినపత్రిక

# గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కార్పొరేటు వైద్యం అందించడమే లక్ష్యం

## గుణపాడులో మెగా కంటి వైద్యశిభిరం. సామాజిక సేవ అందించిన గుణపాడు లిస్కౌట్ విద్యార్థులు.








చిట్టమూరు. (ఇది నిజం ప్రతినిధి) గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజానీకానికి కార్పొరేట్ వైద్యం అందించాలన్నది ఎం వి రావు ఫౌండేషన్ లక్ష్యమని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కె రామిశెట్టి అన్నారు. చిట్టమూరు మండలం గుణపాడు మోడల్ ప్రైమరీ స్కూల్ ఆవరణలో శనివారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ. ముప్పవరపు వెంకటేశ్వరరావు వారి శ్రీమతి ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18వ వార్షికోత్సవ సందర్భం గునపాడు ఎం.పి . పాఠశాల ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని కె. రామిశెట్టి ప్రారంభించి స్వర్గీయ వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి గారి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలవన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం వి రావు ఫౌండేషన్ ప్రారంభం నాటి మంచి నేటి వరకు 11, 027 సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కోట పట్నానికి చెందిన రమేష్ ఐ కేర్ నేత్ర వైద్యనిపు నులు వంజీవాక. రమేష్ శిబిరానికి హాజరైన రోగులకు కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం దృష్టిలోపం ఉన్న వారిని అతి తక్కువ ధరకు కంటి అద్దాలను అందజేశారు. నిరుపేదలైన వృద్ధులకు కంటి చుక్కల మందులను ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటిలో శుక్లాలు పొరలు ఉన్న వారిని గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం నెల్లూరు వాసన ఐ కేర్ కు కంటి ఆపరేషన్ నిమిత్తం తరలించి వారి ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉచిత కంటి వైద్యశిభిరం నకు 70 మందికి పైగా వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు.

గుణపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కౌట్ విద్యార్థులు శిబిరంలో హాజరై వారి సేవలందించారు.

ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మెన్ ముప్పవరపు. లీలా. మోహన్. కృష్ణ, కార్యదర్శి ఏం. విజయలక్ష్మి, కె. రామిశెట్టి, ప్రధానోపాధ్యాయుడు జి. మురళి, ఉపాధ్యాయులు టీ.కాత్యాయని, జీ. ముత్యాలమ్మ,. చా. పట్టాభిరం, జిల్లా పరిషత్ హై స్కూల్ స్కౌట్ ఉపాధ్యాయుడు పిడి. భరత్ మహిపతి, స్కౌట్ విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# అమరావతి హాస్పిటల్ 19వ వార్షికోత్సవం - సేవా దృక్పథంతో డయాలసిస్ కేంద్రం విస్తరణ





గూడూరు. (ఇది నిజం ప్రతినిధి ) ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని ప్రముఖ వైద్యశాల అమరావతి హాస్పిటల్ 19వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా శనివారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మరియు ప్రగతి కుటుంబ సభ్యులు హాస్పిటల్ అధినేతలు డాక్టర్ రమణయ్య, నిర్మల దంపతులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాటల్లో:?"గూడూరు ప్రాంత ప్రజలకు గత 18 ఏళ్లుగా అమరావతి హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలు ఎంతో అభినందనీయం. డాక్టర్ రమణయ్య గారు కేవలం వైద్యుడిగానే కాకుండా, సేవా దృక్పథం కలిగిన వ్యక్తిగా ఈ ప్రాంతంలో మంచి గుర్తింపు పొందారు. నేడు 19వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఈ తరుణంలో, వారు మరిన్ని అత్యాధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. తెలియజేశారు,?డాక్టర్ రమణయ్య, నిర్మల దంపతుల ప్రకటన:వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని హాస్పిటల్ అధినేతలు ఒక కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. వారు మాట్లాడుతూ:మెరుగైన డయాలసిస్ సేవలు: ప్రస్తుతం హాస్పిటల్‌లో డయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నాయి. అయితే కిడ్నీ వ్యాధిగ్రస్తుల అవసరాలను గుర్తించి, రేపు (ఆదివారం) మరో 12 కొత్త డయాలసిస్ మిషన్లను ప్రారంభిస్తున్నాము.మొత్తం సామర్థ్యం: దీనితో హాస్పిటల్‌లో మొత్తం డయాలసిస్ మిషన్ల సంఖ్య 20కి చేరుకుంటుంది తెలియజేశారు.

# శనగ రైతులకు ఊరట...కేంద్రం అనుమతితో కొనుగోలు పెంపు

## మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో కేంద్రం గ్రీన్ సిగ్నల్

### కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి అచ్చెన్న



అమరావతి. (ఇది నిజం ప్రతినిధి )రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం దృఢసంకల్పంతో పనిచేస్తోందని, రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం కలగనీయబోమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా మంత్రి అచ్చెన్నాయుడు చొరవ చూపి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో శనివారం విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శనగలు, మొక్కజొన్న పంటల పరిస్థితిని సమగ్రంగా వివరించి, రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఈ ఏడాది రాష్ట్రంలో శనగల సాగు గణనీయంగా పెరిగి, మొత్తం సుమారు 7,13,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైందని తెలిపారు. ఇప్పటివరకు 94,500 మెట్రిక్ టన్నుల శనగలు కొనుగోలు పూర్తయిందని, మిగిలిన పంటను రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందని కేంద్రానికి వివరించారు. అదనంగా 1,78,250 మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యాన్ని పెంచాలని కేంద్రాన్ని కోరారు. మంత్రి విజ్ఞప్తికి స్పందించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పీఎస్ఎస్ స్కీం కింద అదనంగా 15,000 మెట్రిక్ టన్నుల శనగలు తక్షణమే కొనుగోలు చేయడానికి అనుమతి ఇస్తూ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన 68,750 మెట్రిక్ టన్నుల శనగలను కూడా త్వరలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. అలాగే మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం కనీస మద్దతు ధర కంటే తక్కువకు పంట అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మంత్రి కేంద్రానికి వివరించారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు. మిర్చి, పొగాకు రైతులు క్రాప్ డైవర్షన్ చేసి మొక్కజొన్న సాగు విస్తీర్ణాన్ని పెంచారని, దీంతో దిగుబడులు అధికంగా వచ్చినట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ఈ ఏడాది ఇరాన్ యుద్ధ ప్రభావం, ఈతనాల ఉత్పత్తిలో బ్రోకెన్ రైస్ వినియోగం పెరగడం వల్ల మొక్కజొన్నకు డిమాండ్ తగ్గిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. మొక్కజొన్న పంట కొనుగోలు పీఎస్ఎస్ స్కీంలో లేకపోయినప్పటికీ, ప్రస్తుత ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషి తో వెంటనే మాట్లాడి, మొక్కజొన్న కొనుగోలు అంశంపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, కేంద్రంతో సమన్వయం చేసుకుని రైతులకు పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతుల సంక్షేమం, పంటలకు గిట్టుబాటు ధరలు, మార్కెట్ సదుపాయాలు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఫ్లైఓవర్ నిర్మాణంపై స్పష్టత నిర్మాణం కోసం ఇప్పటికే రూ.45.82 మంజూరు

చిల్లకూరు. (ఇది నిజం ప్రతినిధి )జాతీయ రహదారిపై చిల్లకూరు క్రాస్ రోడ్ (పోటుపాళెం రోడ్డు) వద్ద పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ సమస్యను ఆయన తొలిసారిగా 14 జూన్ 2022న కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి గారికి లేఖ ద్వారా తెలియజేశారు. ఆ లేఖలో కృష్ణపట్నం పోర్టు ట్రాఫిక్, జాతీయ రహదారిపై రాకపోకల కారణంగా చిల్లకూరు జంక్షన్ వద్ద ట్రాఫిక్ తీవ్రంగా పెరిగిందని, భవిష్యత్తులో మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆ లేఖలో వివరించారు. ఈ నేపథ్యంలో అక్కడ ఫ్లైఓవర్ నిర్మాణం లేదా రహదారి పునర్నిర్మాణం అత్యవసరమని కోరారు. అనంతరం పలు వ్యాయాలు ఆయనతో బేటీ అయిన ఎంపీ గురుమూర్తి ఈ అంశం పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి ఈ అంశాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు 2025 ఫిబ్రవరి 6న లోక్‌సభలో ప్రశ్న సంఖ్య 498 రూపంలో లేవనెత్తారు. చిల్లకూరు క్రాస్ రోడ్ వద్ద వాహనదారులు, పాదచారుల కోసం వంతెన (వీయూపీ/ఎఫ్ఓబీ) నిర్మాణంపై ప్రభుత్వం ప్రతిపాదనలు స్వీకరించిందా, వాటిని ఆమోదిస్తుందా, పూర్తి చేసే కాలపరిమితి ఎంత అనే అంశాల గురించి ప్రశ్నించారు. ఇందుకు కేంద్ర జాతీయ రహదారుల శాఖా మంత్రి సమాదనం ఇచ్చారు. చిల్లకూరు వెహికులర్ అండర్ పాస్ నిర్మాణానికి రూ. 45.82 కోట్ల అంచనాతో ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఇందులోనే పాదచారుల రహదారిని సురక్షితంగా దాటేందుకు కూడా ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయని, పనులు ప్రారంభమైన తర్వాత సుమారు 15 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించబడిందని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం భూ సేకరణ పనులు పురోగతిలో ఉన్నాయని సంబంధిత జాతీయ రహదారుల శాఖాధికారుల సమాచారం.




# నాయుడుపేట ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ పెసల గుర్రప్ప శెట్టి జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఘనవిజయం





సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి నాయుడుపేట అర్బన్ ఇది నిజం ప్రతినిధి ః. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట పట్టణంలోని గుర్రప్ప శెట్టి జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఘన విజయం సాధించారని కాలేజీ ప్రిన్సిపాల్ ఆయన సంతోషాన్ని తెలియపరిచారు,కామర్స్ సబ్జెక్ట్ నందు సాపల. సుజాత. మొదటి సంవత్సరం వంద మార్కులు గాను 98 మార్కులు మరియు రెండవ సంవత్సరం వంద మార్కులకు గాను 99 మార్కులు సాధించిందని కామర్స్ లెక్చరర్ పులగల రవికుమార్ తెలియజేశారు,తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ పెసల గుర్రప్ప శెట్టి జూనియర్ కళాశాలలో సీఈసీ ఇంగ్లీష్ మీడియం రెండవ సంవత్సరం మొత్తం 1000 మార్కులకు గాను 926 మార్కులు అత్యధిక మార్కులు సాధించిన. సాపల సుజాతకు. కళాశాల ప్రిన్సిపాల్. ఎం హనుమంతరావు. శాలువాలతో సత్కరించి ఆర్థిక సహాయం అందించారు అదేవిధంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఇసి ఇంగ్లీష్ మీడియం నందు 500 మార్కులు గాను 396 మార్కులు సాధించిన. ఎస్ సుప్రియ. అభినందనలు తెలియజేశారు అంతేకాకుండా మా కళాశాలలో ఒకేషనల్ కోర్స్ నందు సీనియర్ ఈటీ. గ్రూపు నందు రెండవ సంవత్సర విద్యార్థులు కే వెంకటరమణ. 906/100 కే. హరీష్. 791/100,వై. జస్వంత్. 750/100 సీనియర్ మీూ గ్రూపు నందు. బి. శశి. 846/1000 కే.హారతి. 767/1000,ఐ. గాయత్రి. 753/1000 రెండవ సంవత్సరం సీనియర్ వీడాూ గ్రూపు నందు. ఎన్. పార్థసారథి. 818/1000,పసల. చరణ్. 720/1000 డి. సంపత్. 662/1000, మొదటి సంవత్సరం ఒకేషనల్ గ్రూపు నందు. 6 మంది విద్యార్థులకు 500 కి గాను 400 పైన వచ్చిన మా విద్యార్థులు. ఎస్. వాసు. 458/500ఎస్. మల్లేశ్వర్. 445/500,టి. వెంకట్. 419/500 టి. శ్రావణ్ కుమార్. 407/500,బి. సురేంద్ర. 406/500 వై. ప్రసన్న. 404/500,మొదటి సంవత్సరం మీూ. గ్రూపు నందు సిహెచ్. విష్ణు ప్రియ. 405/500,మొదటి సంవత్సరం వీడాూ. గ్రూపు నందు ఎం. భాను ప్రసాద్. 382/500,ఎస్ కే. సోషల్. 367/500. మార్కులు సాధించారని శ్రీ పసుల గుర్రపు శెట్టి జూనియర్ కళాశాల ఎం హనుమంతరావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ కల్లూరు గురవయ్య పులగల రవికుమార్. మాధవి. అనిత. సౌజన్య సుధా. సునీత. సుకీర్తి. తోట సునీత. సులోచన. రమణారావు. ఈశ్వరయ్య. బాపనయ్య. మేర్లపాక శ్రీనివాసులు. ప్రసాద్. పెంచలయ్య. తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మజ్జిగ పంపిణీ నుండి దివ్యాంగుడి ట్రై సైకిల్ వరకు వినూత్న సేవలతో దూసుకుపోతున్న సీఐ మురళీకృష్ణ

## ఖాకీలో కఠినత్వం ఉన్న--సామాజిక సేవాహృదయంలో కరుణ... సీఐ మురళీకృష్ణ సేవలకు ప్రజలు ప్రశంసలు



సూళ్ళూరుపేట అర్బన్ (ఇది నిజం ప్రతినిధి ) తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట సర్కిల్ పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణలో కఠిన అధికారిగా పేరుగాంచిన సూళ్ళూరుపేట సీఐ ఎం. మురళీకృష్ణ, సామాజిక సేవలోనూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. విధి నిర్వహణలో కచ్చితత్వంతో పాటు మానవత్వంతో ముందుకు సాగే ఆయన చర్యలు స్థానిక ప్రజల ప్రశంసలను అందుకుంటున్నాయి. గతంలో పరీక్షల సమయంలో విద్యార్థులు ఎండల తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న దృశ్యాన్ని గమనించిన సీఐ మురళీకృష్ణ, వారికి చల్లని మజ్జిగను అందించడంతో పాటు పెన్నులు, ప్యాడ్లు వంటి పరీక్షా సామగ్రిని పంపిణీ చేసి ప్రోత్సహించారు. విద్యార్థులకు ధైర్యం నూరిపోస్తూ తండ్రిలా అండగా నిలిచారు. ఈ సేవా కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. అలాగే, పట్టణంలోని గణపతి నగర్‌లో నివసిస్తున్న వికలాంగుడు వాయిలూరు మునెయ్య పరిస్థితిని తెలుసుకున్న సీఐ మురళీకృష్ణ,



# డ్వాక్రా సంఘాలకు డిజిటల్ సేవలు సంఘమిత్రలకు మొబైల్ ఫోన్లు అందజేసిన సత్య వేడు ఎమ్మెల్యే.



సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి సత్య వేడు ఇది నిజం ప్రతినిధి ःతిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో డ్వాక్రా మహిళల సాధికారతకు ప్రభుత్వం మరో అడుగు ముందడుగు వేసింది. మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత డిజిటల్ దిశగా తీసుకెళ్లేందుకు సంఘమిత్రలకు ఉచిత మొబైల్ ఫోన్లను అందజేశారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని సంఘమిత్రలకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధిలో సంఘమిత్రలు కీలక పాత్ర పోషించాలని సూచించారు.డ్వాక్రా సంఘాల పొదుపులు, రుణాల వసూళ్లు, బ్యాంకు లావాదేవీలు వంటి అంశాల్లో సంఘమిత్రలు మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే సంఘమిత్రల సేవలు చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.ప్రతి పది సంఘాలకు ఒక ఈ నారీని నియమించి మన డబ్బులు మన లెక్కలు యాప్ ద్వారా అన్ని లావాదేవీలను డిజిటల్ పద్ధతిలో నమోదు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి మొబైల్ ఫోన్లను అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అంతే కాకుండా మహిళా సంఘాలు కేవలం పొదుపుకే పరిమితం కాకుండా చిన్న పరిశ్రమలు, వ్యాపార రంగాల్లోకి అడుగుపెట్టి ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 271 మంది సంఘమిత్రలకు సాంసంగ్ మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఫోన్లతో పాటు స్క్రీన్ గార్డ్, పౌచ్, ట్యాగ్ వంటి ఉపకరణాలను కూడా అందజేశారు సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం, వరదయ్యపాలెం, బుచ్చినాయుడు కండ్రిగ మండలాలకు చెందిన సంఘమిత్రలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మండలాల వెలుగు ఏపీఎంలు, కోఆర్డినేటర్లు, సీసీలు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# అక్రమ కేసులు, కక్షసాధింపు రాజకీయాలకు భయపడం సత్యన్న వెన్నంటే వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాకాణి పూజిత రెడ్డి.

**రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది కార్యకర్తలకు అండగా కిలివేటి సంజీవయ్య, పూజితమ్మ ఘాటు విమర్శలు :**



సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి పెళ్లకూరు మండలం ఇది నిజం ప్రతినిధి ःతిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం పెళ్లకూరు మండలం చిల్లకూరు గ్రామంలో తేదీ 18.04.2026 దీన శనివారం ఉద్విగ్న వాతావరణం నెలకొంది. మాజీ ఎన్డీసీసీబీ ఛైర్మన్, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్య నారాయణరెడ్డి పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ, వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి కాకాణి పూజిత రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తో కలిసి ఆమె సత్యనారాయణ రెడ్డి నివాసానికి చేరుకుని, వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అక్రమ కేసులతో కక్షసాధింపులకు మేము భయపడేది లేదు. అని ఘాటుగా స్పందించారు. అయితే ఈ సందర్భంగా కాకాణి పూజిత రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికార మదంతో ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపు చర్యలకు దిగుతోందని మండిపడ్డారు.సత్యన్న నిబద్ధత గల నాయకుడు.ఆయనపై పెట్టిన కేసులు పూర్తిగా అక్రమమైనవి.న్యాయస్థానాలపై మాకు నమ్మకం ఉంది, సత్యన్న త్వరలోనే క్లీన్ చిట్‌తో బయటకు వస్తారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు,పార్టీ మీకు అండగా ఉంటుంది అని ఆమె పిలుపునిచ్చారు.రాక్షస పాలనపై ఆమె ధ్వజమెత్తినారు.మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పాలన నడుస్తోందని, తెలుగుదేశం పార్టీ నాయకుల దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వైఎస్సార్సీపీ నాయకులను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని, న్యాయం కోసం తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, మహిళా ప్రతినిధులు, సోషల్ మీడియా విభాగం సభ్యులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. "సత్యన్నకు న్యాయం జరగాలి" అంటూ కార్యకర్తలు నినదించడంతో చిల్లకూరు గ్రామం వైఎస్సార్సీపీ జెండాలతో హోరెత్తింది.

# శ్రీసిటీలో శ్రీవాణి ఉగాది పురస్కారాల వేడుకలు ఏర్పాటు చేసిన సాహిత్య వేదిక శ్రీవాణి

**పలువురి ప్రముఖులకు పురస్కారాల ప్రదానం చేసిన శ్రీ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సంగారెడ్డి**




సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి వరదయ్యపాలెం శ్రీ సీటీ ఇది నిజం ప్రతినిధి ःతిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం శ్రీ సిటీలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో తేదీ 18.04.2026 దీన తెలుగు ఉగాదిని పురస్కరించుకుని యేటా శ్రీసిటీలో నిర్వహించే ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని శనివారం అత్యంత వేడుకగా నిర్వహించారు. శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక బిజినెస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆధ్యాత్మిక, సాహిత్య రంగాలకు చెందిన నలుగురు ప్రముఖులకు ఉగాది పురస్కారాలను అందచేశారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి చేతుల మీదుగా ప్రముఖ పద్య నాటక కళాకారులు డాక్టర్ మీగడ రామలింగస్వామి గారు, హరికథా భాగవతార్ డాక్టర్ ముప్పవరపు సింహాచల శాస్త్రి గారు, ఆధ్యాత్మికవేత్త కందాడై సెల్వన్ గారు, జానపద కవి గాయకులు పోల్లూరు జగన్నాథం గారు పురస్కారాలను అందుకున్నారు.విశాఖపట్నంకు చెందిన కళారత్న డా. మీగడ రామలింగ స్వామి 47 ఏళ్లుగా తెలుగు పద్యనాటక రంగంలో కవి, నటుడు, దర్శకుడు, గాయకుడు, రచయితగా విశిష్ట సేవలు అందించారు. గుంటూరు వాసి, తిరుపతి ఎస్వీ సంగీత కళాశాల మాజీ ప్రధానాచార్యులు ముప్పవరపు సింహాచల శాస్త్రి హరికథలో నాలుగు దశాబ్దాల అనుభవం, రామాయణం మరియు కర్ణాటక సంగీతంలో ప్రావీణ్యులు. ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు, మంగళంపాడుకు చెందిన కందాడై సెల్వన్ 36 సంవత్సరాల ఉపాధ్యాయ సేవ అనంతరం దివ్యప్రబంధాన్ని తెలుగులోకి అనువదిస్తూ గ్రామీణ ప్రజలకు శ్లోకాలు, స్తోత్రాలు బోధిస్తున్నారు. తిరుపతి జిల్లా వరదయ్యపాలెం నివాసి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ప్రజాకవి, గాయకుడు అయిన పొల్లూరు జగన్నాథం జానపద గాయకులుగా సుపరిచితులు. ఎ,ఐ,ఆర్ ఇ,టి, వి మాధ్యమాల్లోను తన కార్యక్రమాలు ప్రసారమై గుర్తింపు పొందారు.పురస్కార గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సన్నారెడ్డి, ప్రముఖులను సత్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పారిశ్రామికంగా ఎదుగుతున్న శ్రీసిటీ, మంచి నివాసయోగ్య ప్రాంతంగా రూపుదిద్దుకునే క్రమంలో కళలను ప్రోత్సహిస్తూ శ్రీవాణి ఆధ్యాత్మిక సాహిత్య వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ ప్రతినెలా నిర్వహించే శ్రీవాణి కార్యక్రమాల్లో శ్రీసిటీ పరిధిలోని ఉద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు, ప్రజలు చురుగ్గా పాల్గొనాలని కోరారు.పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధితో పాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తూ శ్రీవాణి వేదిక ద్వారా ఆధ్యాత్మిక సాహిత్య కార్యక్రమాలను చేపట్టడం పట్ల శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డిని అభినందించారు. శ్రీసిటీలో పచ్చదనం, సమగ్ర ప్రణాళికతో కూడిన అభివృద్ధిని ప్రశంసించారు. తమ ప్రతిభను గుర్తించి ఉగాది పురస్కారాలకు ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీసిటీ ఉద్యోగులు, వారి కుటుంబీకులు, పరిసర గ్రామాలతో పాటు సూళూరుపేట, శ్రీహరికోట, చెన్నై నుంచి పలువురు సాహిత్య ప్రియులు పాల్గొన్నారు. శ్రీసిటీ పీఆర్వో పల్లేటి బాలాజీ కార్యక్రమ ప్రయోక్తగా వ్యవహరించారు.

# ఉలవపల్లి కొండ పోరంబోకు స్థలాలు ఆక్రమణ




చేజర్ల (ఇదినిజం ప్రతినిధి-కామంచి హజరత్)నెల్లూరు జిల్లాలోని చేజర్ల మండలంలోని ఉలవపల్లి కొండపోరంబోకు స్థలం సర్వే నంబర్ 124 లో దాదాపు 333 ఎకరాలు కొండపోరంబోకు ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. అయితే ఇందులో గతంలో కొంత స్థలం జగనన్న లేఅవుట్ల కింద చేజర్ల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఇల్లు ప్లాట్లు ఇవ్వడం జరిగినది.అలాగే దానికి ఎదురుగా ఉన్న కొండ పోరంబోకు స్థలంలో ఉలవపల్లి గ్రామ ప్రజల లబ్ధిదారులకు ఇళ్ల ప్లాట్లు గతంలో ఇవ్వడం జరిగినది.అలాగే ఇదే సర్వే నంబర్ లో ఎక్స్ మిలిటరీ సంబంధించిన ముగ్గురు వ్యక్తులకు మూడు ఎకరాలు చొప్పున వారికి ప్రభుత్వమే గతంలో స్థలాలు ఇవ్వడం జరిగినది.ఇది ఇలా ఉండగా ఈ 124 సర్వే నెంబర్ లో దాదాపు 333 ఎకరాల్లో 30 నుండి 40 ఎకరాలు వరకు కొండ పోరంబోకు ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికావడం జరిగినది.పెద్ద మొత్తంలో ఒక్కొక్కరు 10 ఎకరాలు 5 నుండి 7 ఎకరాలు చొప్పున చదును చేసుకుని ఆక్రమించి వారి కబంధహస్తాలలో బంధించుకోవడం జరిగింది.వారి చేతులలో చిక్కుకున్న సంగతి అందరికీ తెలిసినదే అయితే ఈ ప్రభుత్వ కొండ పోరంబోకు స్థలాలు కబ్జాకి గురవుతుంటే గతంలో పనిచేసిన రెవిన్యూ యంత్రాంగం నిద్రా వ్యవస్థలో ఉండగా ఈ పని జరిగిందని ప్రజలు వాపోతున్నారు.ఈ ప్రభుత్వ స్థలాలు ఆ కబ్జాదారుల కబంధహస్తాల నుండి విడిపించే శక్తి ప్రభుత్వ యంత్రాంగానికి లేకపోవడంతో ప్రజలకు రెవెన్యూ వ్యవస్థ పై పూర్తిగా నమ్మకం పోయింది.ఓ వ్యక్తి అయితే దాదాపు 10 ఎకరాలు చదును చేసుకుని ఆక్రమించుకుంటే ఇంకో వ్యక్తి 6 నుండి 7 ఎకరాలు లోపల ప్రభుత్వ కొండ పోరంబోకు స్థలాలను ఆక్రమించుకోవడం అలాగే ఇంకో వ్యక్తి ఏకంగా 10 ఎకరాలు ఆక్రమించుకొని చదును చేసుకుని అందులో జామాయిల్ వేసుకోవడం విడ్డూరం కలిగించే విధంగా ఉంది.ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవడం ప్రభుత్వం బాధ్యత కాదా అని ప్రజలు ప్రభుత్వ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీని మీద ఉన్నతాధికారులు దృష్టి సారించి ఆ కబ్జాదారుల కబంధ హస్తాల నుండి ఆక్రమిత కొండ పోరంబోకు స్థలాలు విడిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ స్థలాలు కనుమరుగయ్యే అవకాశం ఎక్కువగానే ఉన్నాయని ప్రజలు గుసగుసలాడుతున్నారు.ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురి అవుతుంటే ప్రభుత్వ అధికారులు చోద్యం చూడటం ఏమాత్రం తగదని వెంటనే విచారణ జరిపి ఆ ప్రభుత్వ స్థలాలను ఆక్రమిత వ్యక్తుల నుండి ప్రభుత్వం స్వాధీనం పరుచుకొని ప్రభుత్వ స్థల బోర్డులను ఏర్పాటు చేయాలని ఎవరైనా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్నట్లయితే కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.







# అనుముసముద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం

**చిన్నారుల పౌష్టిక ఆహారం పట్ల తల్లులు జాగ్రత్తగా ఉండాలి**



ఏఎస్ పేట (ఇది నిజం ప్రతినిధి హరికృష్ణ) ఏఎస్ పేట మండలంలోని అనుమసముద్రం గ్రామం పంచాయితీ ఎస్టీ కాలనీలో పోషణ్ పక్వాడ కార్యక్రమం సిడిపిఓ సునీలత మేడం కస్తూరి మేడమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9 తేదీ నుండి 23 తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు గర్భిణీలు బాలింతలు తగినంతగా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని స్వీకరించాలని సమతుల ఆహారాన్ని తీసుకోవాలని అంగన్వాడి కేంద్రాల నుండి లభించే పౌష్టిక ఆహారాన్ని కూడా తప్పకుండా తీసుకోవాలని వారు బాలింతలకు గర్భిణీలకు తెలియజేశారు అలాగే పిల్లల ఆరోగ్యం పట్ల తండ్రి భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలని వారు తెలిపారు వారికి సెల్ ఫోన్లు దూరంగా ఉంచాలని జింక్ ఫుడ్స్ భుజించకుండా చూడాలని సిడిపిఓ సునీలత మేడం సూపర్వైజర్ కస్తూరి మేడం లు తెలియజేశారు అలాగే మంచి ఆహారం తీసుకుంటే రక్త హీనతకు గురికాకుండా ఉండగలరని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ సునీలత సూపర్వైజర్ కస్తూరి అంగన్వాడి కార్యకర్తలు కే ప్రసన్న సిహెచ్ రూతమ్మ పుష్పకళ ఎస్కే జరిందాస్ ఇంకా అంగన్వాడి ఆయాలు గర్భిణీలు బాలింతలు పిల్లలు పిల్లల తల్లిదండ్రులు గర్భిణీల భర్తలు తదితరులు పాల్గొన్నారు



## కాలేరిగుంటగిరిజన కాలని వాసులకు బిరసంస్థ పాకెట్స్ పంపిణి.



నెల్లూరు జిల్లా,కావలి, (ఇదినిజం ప్రతినిధిటైమ్ టు హెల్ప్ ట్రస్ట్ వ్యవస్థాపకఅధ్యక్షులు నందిపాటి రమేష్ ఆధ్వర్యంలో పాస్టర్ జి.ఇజ్రాయల్ దాతృత్వంతో,కాలేరి గుంట గిరిజనకాలనీ వాసులకు చికెన్ బిరియాని పాకెట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భముగ, స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు స్ కే. బాష మాట్లాడుచు, పాస్టర్ ఇజ్రాయల్ ,పేద గిరిజనులకు, మంచి మనస్సుతో చికెన్ బిరియాని,అందచేయాలనెసంకల్పముతో మందుకు రావడం చాలా సంతోషకరవిషయమని,మరియు,సామాజిక సేవా కార్యక్రమములలోఎంతో ఆసక్తితో,, ముందుంటు స్వచ్ఛంద సంస్థలలో క్రియాశీలక సభ్యులు నందిపాటి రమేష్ కుధన్యవాదములు తెలుపుతు,మా స్వచ్ఛందసేవా ప్రతినిధులు వారివారి పరిధిలో, వివిధ విభాగాల్లో ఎన్నో సామాజిక, సేవా కార్యక్రమములు, నిర్వహిస్తున్నారని,అభినందనలు, తెలుపుతున్నామని తెలిపారు. పై కార్యక్రమం లో రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు మ్ వీ ప్రసాద్ రావు, ఆపద్భాందవ సేవా ట్రస్ట్ దామ మధుసూదన్ రావు,జాగో సేవా సంస్థ.జమీర్, పాస్టర్ కుటుంబ సభ్యులు, గిరిజనకాలనీ వాసులు పాల్గొన్నారు.

## బిట్రగుంట రైల్వే సమస్యలపై డి ఆర్ ఎం మోహిత్ సోనాకియాకు బాంచ్ వినతి.



నెల్లూరు జిల్లా,బోగోలు,(ఇదినిజం ప్రతినిధి బిట్రగుంట: విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియా శనివారం బిట్రగుంట పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా బిట్రగుంట బ్రాంచ్ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, స్థానిక రైల్వే స్టేషన్ అభివృద్ధి మరియు ప్రయాణికుల ఇబ్బందులపై సమగ్రమైన వినతిపత్రాన్ని సమర్పించారు. బిట్రగుంట స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ నంబర్ 1, 2 మరియు 3లలో రైలు పెట్టెల వరుస క్రమాన్ని తెలిపే కోచ్ డిస్ప్లే బోర్డులు'లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు.వృద్ధులు, దివ్యాంగులు మరియు రైల్వే సిబ్బంది సౌకర్యార్థం ప్లాట్‌ఫారమ్‌ల మధ్య రాకపోకల కోసం లిఫ్ట్ సదుపాయాన్ని కల్పించాలని విన్నవించారు.ప్రయాణికుల రద్దీ దృష్ట్యా 12743 ఢ 12744 (విజయవాడ - గూడూరు) ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును బిట్రగుంట స్టేషన్‌లో నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ వినతిపై ఑=వీ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ=వీఖ బిట్రగుంట బ్రాంచ్ నాయకులు మరియు రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## వన్ టౌన్ కొత్తపేటలో స్వర్గీయ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ).9. వర్ధంతి సందర్భంగా వస్త్రాలు పంపిణీ

విజయవాడ :(ఇదినిజం ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కొత్తపేట సెంటర్లో.మాజీ





మంత్రివర్యులు స్వర్గీయ దేవినేనిరాజశేఖర్ (నెహ్రూ) 9వ వర్ధంతి సందర్భంగా పోతిన రాము యూత్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్ర పంపిణీ విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్ బుక్స్ పంపిణీ నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమని మాజీ నగర మేయర్ రాయిన భాగ్యలక్ష్మి అన్నారు, శుక్రవారం కొత్తపేట పిడిఆర్ కన్వెన్షన్ ప్రాంగణంలో పోతిన రాము యూత్, ఆహ్వానం కమిటీ పొట్నూరి సునీల్, రాజగిరి గోపిరాజు, మహాదేవ శ్రీనివాసరావు,ఆధ్వర్యంలో 9వ వర్ధంతి సందర్భంగా, దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, విజయవాడ నగర మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్, వైసీపీ మాజీ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ,హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) 9వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా పేదలకు వస్త్రాలు, విద్యార్థినీ విద్యార్థులకు స్టేషనరీ, స్కాలర్షిప్లు, ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమాలునిర్వహించినట్లు తెలిపారు, దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) భౌతికంగా దూరమై 9 సంవత్సరాలైనా అందరి మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని దానికి నిదర్శనం అని అన్నారు, పోతిన రాము యూత్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా జయంతి, వర్ధంతి, నిర్వహిస్తున్నారని అన్నారు,ఈకార్యక్రమంలో ,అయితా కృష్ణకిషోర్ , ఆహ్వాన కమిటీ , వైసిపి నాయకులు మజ్జి శ్రీనివాసరావు, రాంపిళ్ళ వాసు, మరుపిళ్ళ తాతారావు, మేదర కృష్ణ, కర్రీ గౌరీ, దుక్క హరి భాస్కర్ ,పనుకు సుశీల, కామందులడూండీ ,నాగోతి పూర్ణ, తదితరులు పాల్గొని దేవినేని రాజశేఖర్ నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పించారు

## కే.ఎన్ పల్లి లో 8వ పోషణ పక్వాడా కార్యక్రమం

చేజర్ల (ఇదినిజం ప్రతినిధి-కామంచి హజరత్)చేజర్ల మండలంలోని కేఎన్ పల్లి గ్రామం నందు నిర్వహించడం జరిగినది గర్భవతులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు హాజరైనారు కార్యక్రమంలో పిల్లలు తల్లులు తీసుకునే ఆహారంలో విటమిన్లు ప్రోటీన్లు పిండి పదార్థాలు అన్ని రకాల పోషక విలువలు ఉండే పాలు గుడ్లు ఆకుకూరలు లాంటివి ఆహారంలో ఉండేటట్లు కుటుంబ సభ్యులందరూ చర్యలు చేపట్టాలి 3 సంవత్సరాల లోపు తల్లులందరికీ డెమో చేసి చూపించడం జరిగింది ప్లాస్టిక్ డబ్బాలు కవర్లలో నిల్వ ఉంచకుండా చూసుకొనవలెను అంగన్వాడీ



కేంద్రంలో హాజరయ్యే3నుండి 6 సంవత్సరాల పిల్లలకు కేంద్రంలో ఆటపాటల ద్వారా నేర్పించబడును చూపించి ప్రీస్కూల్ మీద కలిగించడం జరిగింది సూపర్వైజర్ ఎం.పద్మ ఎమ్ఎల్ హెచ్ పిమాధురి ఏఎన్ఎం పాల్గొన్నారు.



## జనగణనలో పెద్దఎత్తున ప్రజలందరూ పాల్గొనాలి.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల.

### స్వీయ గణనలో తన వివరాలు నమోదు చేసిన కలెక్టర్..



నెల్లూరు, ఏప్రిల్ 18: (ఇదినిజం ప్రతినిధి ):జిల్లాలో జనగణన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల స్వీయ జనగణన (రావశ్రీట జుఅబఎవతీఫ్అశీఅ) ప్రక్రియలో భాగంగా తన కుటుంబానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్నారు.ఒవ.ఎవఅంబం.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా మొత్తం 33 ప్రశ్నలతో కూడిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేసిన కలెక్టర్, ప్రజలు కూడా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రతి కుటుంబం తమ ఇళ్లకు సంబంధించిన వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని తెలిపారు.దేశ జనాభా లెక్కలు సక్రమంగా నమోదు కావడం ద్వారా అభివృద్ధి ప్రణాళికలు, యువతకు ఉపాధి అవకాశాలు, పరిశ్రమల స్థాపనకు దోహదపడుతాయని ఆయన స్పష్టం చేశారు.జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## తుమ్మలగుంటలో ఘనంగా "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం.

తిరుపతి రూరల్, ఇదినిజం ప్రతినిధితిరుపతి రూరల్ మండలంలోని తుమ్మలగుంట గ్రామపంచాయతీలో శనివారం ఉదయం 10 గంటలకు "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. అనంతరం పంచాయతీ పరిధిలోని వీధులను శుభ్రపరిచి, పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త - పొడి చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగ నిషేధం తదితర అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు బిరుదాల భాస్కర్ రెడ్డి, తుమ్మలగుంట ఎంపీటీసీ వై. బుజ్జమ్మ, టిడిపి నాయకులు ఓ. కేశవులు శెట్టి, జి. సుబ్రహ్మణ్యం, ఎస్. వెంకటేష్ నాయుడు, మాజీ ఎంపీటీసీ ఎస్. సరస్వతి, పి. మనోహర్, టి. లక్ష్మీనారాయణ, యోగానంద రెడ్డి, అరుణ్ కుమార్, మోహన్, ఏఎన్ఎం, మహిళా పోలీస్ సిబ్బంది, వినయ్ కుమార్, చత్రపతి, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గిరిజనులకు ప్రతి రోజూ నీరు అందించండి.

**- కాలనీలో మౌలిక సదుపాయలు కల్పించండి.**
**- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి.**
**- 36వ వార్డు పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే.**



నెల్లూరు జిల్లా, కావలి, (ఇదినిజం ప్రతినిధిగిరిజనులకు ప్రతి రోజూ నీరు అందించాలని, ఉపేక్షిస్తే ఊరుకునేది లేదని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అధికారులను హెచ్చరించారు. కావలి పట్టణంలోని 36వ వార్డు పెంకుల ఫ్యాక్టరీ గిరిజన సంఘం కాలనీలో ఎమ్మెల్యే శనివారం విస్తృతంగా పర్యటించి కాలనీ వాసులను అడిగి పరిస్థితులను తెలుసుకున్నారు. తాగు నీరు ప్రతి రోజూ అందించకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజూ నీటిని అందించాలని, మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో ప్రధానంగా ఎస్టీ, యానాది గిరిజన వర్గాలకు చెందిన కుటుంబాలు అధికంగా నివసిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కష్టపడి జీవనం సాగించే ఈ వర్గాలు ఇటీవల తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఇప్పటికే పైపులైన్ పనులు పూర్తి చేసి నీటి సరఫరా ప్రారంభించినప్పటికీ, మున్సిపాలిటీకి చెందిన మోటార్ దొంగతనం కావడంతో సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు అధికారులు వెల్లడించారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, మోటార్ మరమ్మత్తు పూర్తయ్యేంత వరకు ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించాలని ఆదేశించారు. ఇకపై ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని మున్సిపల్ అధికారులకు స్పష్టం చేశారు. రహదారుల సమస్యను గుర్తించి సిమెంట్ రోడ్ నిర్మాణానికి ఆమోదం తెలుపుతూ, తక్షణమే పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

అలాగే విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించి, వెంటనే విద్యుత్ అధికారులకు స్థంబాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీధి దీపాల లేమితో రాత్రివేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కాలనీ ప్రజలు మళ్లీ సమస్యలు చెప్పాల్సిన అవసరం లేకుండా అన్ని సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని సంబంధిత శాఖలకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. సమాజంలో వెనుకబడిన గిరిజన వర్గాలు తమ సమస్యలను బయటపెట్టలేక మౌనంగా బాధపడుతుంటారని, అలాంటి వారికి అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డిఈ సాయి రామ్, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## దుర్గగుడి కొండపై భాగాన్ని తొలగించి దుర్గమ్మ దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి.



విజయవాడ, (ఇదినిజం ప్రతినిధి దుర్గగుడి అభివృద్ధి పనుల్లో భాగంగా దుర్గ గుడి కొండపై ప్రాంతాన్ని సమతలంగా తొలగించి దేవస్థానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రముఖ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నూతన మాస్టర్ ప్లాన్ లో కేవలం కొండ దిగువ ప్రాంతంలోనే ఎక్కువగా అభివృద్ధి పనులు చేపడుతున్నారని, దీంతో పాటుగా దుర్గ గుడి వద్ద పైనున్న కొండను తొలగించి దుర్గగుడి వద్ద సమాంతరమైన ప్రాంతాన్ని ఏర్పాటు చేయడం ద్వారా దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఆ ప్రాంతంలో భక్తులకు అవసరమైన సదుపాయాలను కలుగ చేస్తే దుర్గగుడి మరింతగా శోభాయమానంగా విరాజిల్లుతుందని ఆకుల శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు. దాదాపు 320 కోట్ల రూపాయలతో చేస్తున్న ఈ అభివృద్ధి పనులకు అదనంగా ఈ పనులను కూడా అభివృద్ధి చేస్తే భక్తులకు దేవస్థానంకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దడం మన అందరి ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు. కొండ విస్తీర్ణంతో పోలిస్తే ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశం చాలా తక్కువని వివరించారు. ఇంద్రకీలాద్రిని తిరుమల తరహాలో అభివృద్ధి చేస్తే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఇంద్రకీలాద్రి కొండ ప్రాంతాన్ని ఆలయ సమాంతర రేఖలో కొండ భాగాన్ని చదును చేయడం ద్వారా కొత్త ప్రాంగణాలను సృష్టించవచ్చని పేర్కొన్నారు. భక్తుల వసతి, అన్నదాన సౌకర్యాలు మెరుగుపరచవచ్చని తెలిపారు. తిరుమలలోని వెంగమాంబ అన్నదాన భవనం లాగే, ఇక్కడ కూడా కొండను తొలిచిన ప్రదేశంలో ఒక భారీ అన్నప్రసాద భవనాన్ని నిర్మించవచ్చున్నారు. ఆధునిక వంటశాలలు, ఒకేసారి వేలమంది కూర్చునే డైనింగ్ హాల్స్ ఇందులో ఏర్పాటు చేయవచ్చని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు కొండపైనే విశ్రాంతి తీసుకునేలా పర్యావరణానికి ఇబ్బంది కలగకుండా "క్లిఫ్ సైడ్" కాటేజీలు లేదా డార్మిటరీలు నిర్మించవచ్చనీ వివరించారు. కొండ కింద లేదా కొండ లోపలి భాగాన్ని ఉపయోగించుకుని భారీ మల్టీ-లెవల్ పార్కింగ్ ఏర్పాటు చేయవచ్చనీ ,దీనివల్ల ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ తగ్గుతుందని ఆకుల శ్రీనివాస్ వివరించారు. ప్రస్తుత మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేస్తే కొండ దిగువ ప్రాంతంలో వాహనాల రద్దీతో విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలా కాకుండా కొండపై ప్రాంతాన్ని సమతలంగా అభివృద్ధి చేస్తే ట్రాఫిక్ కి ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఆయన వివరించారు.

# ప్రకాష్ రాజ్ ఖబడ్దార్...

తిరుపతి ఇదినిజం ప్రతినిది హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడిన నటుడు



ప్రకాష్ రాజ్ పై టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై పరువు నష్టం దావా వేస్తామన్నారు. జిల్లా ఎస్పీకి ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేశామని, ప్రైవేట్ కేసు కూడా వేస్తున్నట్లు తెలిపారు. ప్రకాష్ రాజ్ కు దమ్ము, ధైర్యం ఉంటే తిరుపతికి రావాలని సవాల్ చేశారు. అతడికి టైం దగ్గర పడిందని ఒళ్ళు కొవ్వెక్కి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడికి వీపు విమానం మోగుతుంది జైలుకు పోవడానికి కూడా వెనుకాడనని, హిందువులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు...

# సంరక్షణతోనే సుస్థిర ఆంధ్రప్రదేశ్ సాధ్యం.

**ఎమ్మెల్యే పులివర్తి నాని.**
**పేరూరు చెరువు వద్ద 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం.**
**ఎమ్మెల్యే ద్విచక్ర వాహనంపై చెరువుకట్టను పరిశీలించిన జిల్లా కలెక్టర్.**
**గత ప్రభుత్వ హయాంలో కబ్జాలకు గురైన జలవనరులను కాపాడుకుంటాం: నాని**

తిరుపతి రూరల్, ఇదినిజం ప్రతినిధి. ప్రజల సంక్షేమం, అవసరాలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని,



అందులో భాగంగానే నీటి వనరుల పరిరక్షణకు శ్రీకారం చుట్టామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండలం పేరూరు చెరువు వద్ద జలవనరుల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "నీటి సంరక్షణకు - సుస్థిర ఆంధ్రకు మార్గం" అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఆర్డీవో రామ్మోహన్ గారితో కలిసి ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో వాగులు, వంకలు, చెరువులు యథేచ్ఛగా కబ్జాలకు గురయ్యాయని ఎమ్మెల్యే విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి సంఘాలను బలోపేతం చేసి, భూగర్భ జల మట్టాలను పెంచేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా ద్విచక్ర వాహనం నడుపుతూ, జిల్లా కలెక్టర్ ని వెనుక కూర్చోబెట్టుకుని పేరూరు చెరువుకట్ట పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చెరువు కట్ట సంరక్షణపై అధికారులకు కీలక సూచనలు చేశారు. నీటి నిల్వలను పెంచి వ్యవసాయానికి, తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడటమే లక్ష్యంగా ఈ 100 రోజుల కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు, రైతులు ఇబ్బంది పడకూడదనే ముందస్తు జాగ్రత్తలతో ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని అన్నారు. "చెరువులను, నీటి కుంటలను కబ్జాల నుండి కాపాడుకుంటూ, మన నీటి వనరులను పెంచుకోవడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం." అని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నప్రాసన కార్యక్రమం లో పాల్గొన్న లంక లితీష్.

మైలవరం , ఇదినిజం ప్రతినిధి., మైలవరం లోని వడ్డెర సంఘ నేత



తెలుగుదేశం పార్టీ కార్యకర్త తమ్మిశెట్టి అంకరాజు కుమారుడి అన్నప్రాసన కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ పాల్గొని కుమారుడిని ఆశీర్వదించారు

# ఈ.3 - ఎన్.4 జంక్షన్ అభివృద్ధి పనులు తక్షణం పూర్తిచేయండి.

అమరావతి, ఇదినిజం ప్రతినిది. రాజధాని అమరావతికి ముఖద్వారమైన



వెంకటపాలెం గ్రామం వద్ద సీడ్‌యాక్సెస్‌రోడ్డు(ఈ-3) మీదుగా క్రాస్ అవుతున్న ఎన్ - 4(నవులూరు నుంచి వెంకటపాలెం వచ్చు) రహదారి జంక్షన్ ప్రదేశాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి అభివృద్ధి చేయాలని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) ఛైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి డి.లక్ష్మీపార్థసారథి వారు అధికారులకు ఆదేశాలు జారీచేశారు. రానున్న వారం రోజుల్లో ఈ జంక్షన్‌లో బీటీ పనులు చేపట్టి ముస్తాబు చేయాలని సూచించారు. శనివారం అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రాజధానికి ప్రజల రద్దీ పెరిగినందున ఈ ప్రదేశాన్ని తక్షణం అభివృద్ధి చేయాలన్నారు. విజయవాడ వెస్ట్ బైపాస్‌ను దాటుతున్న కొండవీటివాగు, పాలవాగులను వెంకటపాలెం, యర్రబాలెం గ్రామాల వద్ద మట్టి పూడికతీత పనులను జాతీయ రహదారుల అధికార సంస్థ(ఎన్‌హెచ్ఎఐ) అధికారులతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలన్నారు. ఎన్‌హెచ్-16 రహదారిపై డీజీపీ ఆఫీసు వద్ద ఈ-13 పొడిగింపు పనులను పరిశీలించారు.

# పదవి లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న యువనేత కొట్టగుల్లి.సుబ్బారావు.

**అనేక గ్రామాలకు ఉచిత మంచి నీటి పంపిణీ.**



పాడేరు,అల్లూరి జిల్లా, ఇదినిజం ప్రతినిదిరాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతుండడంతో పలు ప్రాంతాల్లో మంచినీటి కొరత తీవ్రంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో అల్లూరి జిల్లా పాడేరు ప్రధాన కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కూడా తాగునీటి సమస్య ఉత్పన్నమైంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని స్థానిక యువనేత, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి.సుబ్బారావు తన సొంత నిధులతో వాహనాలు, ట్యాంకర్లు ఏర్పాటు చేసి ఉచితంగా మంచినీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో ప్రజలు కొంత ఊరట చెందుతున్నారు. స్థానిక గ్రామస్తులు మీడియాతో మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా ఎలాంటి పదవి లేకపోయినా కొట్టగుల్లి.సుబ్బారావు ప్రజా సేవలో ముందుంటూ పాడేరు ప్రధాన కేంద్రంతో పాటు చుట్టుపక్కల 10 గ్రామాలకు ఉచితంగా మంచినీరు అందిస్తున్నారని తెలిపారు. నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే వస్తారని, కానీ సుబ్బారావు మాత్రం ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలపై స్పందిస్తూ సేవ చేస్తున్నారని కొనియాడారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం ఆనందంగా ఉందని, ఇలాంటి ప్రజాసేవకుడికి భవిష్యత్తులో మరింత బాధ్యతలు అప్పగిస్తే ప్రాంత అభివృద్ధికి తోడ్పడతారని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. రాజకీయ విశ్లేషకులు మాట్లాడుతూ, పదవి లేకపోయినా ప్రజల కోసం కృషి చేస్తున్న కొట్టగుల్లి సుబ్బారావు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని, భవిష్యత్తులో మంచి నాయకుడిగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

# ప్రకృతి ఒడిలో పరవశించిన పాలకులు.

**బొమ్మల మేళాలో భాగంగా కొండపల్లి ఖిల్లాపైకి ట్రెక్కింగ్.**
**పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు.**



కొండపల్లి, ఇదినిజం ప్రతినిది ప్రకృతి ఒడిలో పాలకులు పరవశించారు. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండపల్లిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బొమ్మల మేళాలో భాగంగా శనివారం ఉదయం కొండపల్లి ఖిల్లా పైకి మెట్ల మార్గం ద్వారా హెరిటేజ్ ట్రెక్కింగ్ నిర్వహించారు. కొండపల్లి ఖిల్లాపైకి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ట్రెక్కింగ్ చేశారు. ఖిల్లా రోడ్డు నుంచి మెట్ల మార్గం గుండా అటవీ ప్రాంతంలో ఎత్తయిన కొండను అధిరోహించారు. 56 ఏళ్ల వయస్సులో నడుముకు రోప్ కట్టుకుని కొండను ఎక్కి, దిగారు. జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. జై అమరావతి అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ అమరావతి రాజధాని ప్రాంతంలో చారిత్రాత్మక కొండపల్లి ఖిల్లా ఉత్తమమైన ట్రెక్కింగ్ ప్రదేశమన్నారు. ఇది ప్రకృతి సౌందర్యం, కొండలు మరియు పాత కోట శిథిలాలతో సాహసికులకు అద్భుతమైన మధురానుభూతిని ఇస్తుందన్నారు. ప్రకృతి రమణీయ ప్రదేశాలలో సుదీర్ఘమైన, శ్రమతో కూడిన నడకతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తుందన్నారు. ప్రకృతిని ఆస్వాదించడానికి ఒక గొప్ప సాహస యాత్ర అని, చరిత్రకారులకు, సాహస యాత్రికులకు మరపురాని జ్ఞాపకాలను మిగుల్చుతుందన్నారు. కొండపల్లి కోటను నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం. గత ఐదేళ్లు పాలించిన వైసీపీ ప్రభుత్వం కొండపల్లి కోటను దీని అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. 2014-19 మధ్య కాలంలో సీఎం చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయంలో కొండపల్లి కోటకు పూర్వవైభవం తెచ్చేదిశగా అడుగులు వేశారన్నారు. రూ. 6 కోట్లు వెచ్చించి లేజర్ షో ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వంలో రూ. 10 లక్షల శాసనసభ్యుని నిధులు మంజూరు చేసి ఖిల్లాపై అభివృద్ధి పనులు చేశామన్నారు. **కూటమి ప్రభుత్వంలో కొండపల్లి కోటకు పూర్వవైభవం.** మళ్ళీ కూటమి ప్రభుత్వ హయాంలో పర్యాటకంగా అభివృద్ధితో పాటు కొండపల్లి కోట, ఖిల్లా వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు కృషి జరుగుతోందన్నారు. దీన్ని పర్యాటక కేంద్రంగా సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కొండపల్లి కోట చరిత్రను, ప్రాముఖ్యతను వివరించారు. ఇక్కడ మరోసారి డిఆర్సి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. అటవీ, పురావస్తు, పర్యాటక శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. నడకదారి మెట్ల మార్గం అభివృద్ధి చేస్తామన్నారు. ఖిల్లాపైకి వచ్చే రోడ్డు మార్గంలో బూడిద చెర్వు ఉన్నందున ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తామన్నారు. మెట్ల మార్గం నుంచి రోప్ వే ఏర్పాటు పరిశీలనలో ఉందన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కొండపల్లి ఖిల్లా సమగ్రాభివృద్ధికి, పునరుద్ధరణకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాజకీయ కార్యదర్శి టి.డి జనార్ధన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.



విజయవాడ, ఇదినిజం ప్రతినిధి. విజయవాడలో టిడిపి రాజకీయ టి.డి జనార్ధన్ ని ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ కలిశారు. ఈ సందర్భంగా వారి దృష్టికి రెండు అంశాలను తీసుకెళ్ళారు. 1). బేడ బుడగజంగం సామాజిక వర్గ సమస్య 2). దళిత క్రైస్తవుల - ఎస్సీ హోదా సమస్య. నిన్న నంద్యాలలో బేడ బుడగ జంగం సామాజిక వర్గానికి సంబంధించిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మందకృష్ణ మాదిగ వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలుపడం జరిగింది. అందులో భాగంగానే వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అపాయింట్ మెంట్ కోసం నేడు మంద కృష్ణ మాదిగ టీడీ జనార్ధన్ ని కలవడం జరిగింది. వీలైనంత త్వరగా ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ వచ్చేలా చూడాలని టీడీ జనార్ధన్ కి విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే విషయంలో టీడీపీ నేతృత్వంలోని ప్రభుత్వం చొరవ తీసుకోవాల్సి సమయం వచ్చిందని, ఈ అంశం మీద ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి పెట్టేలా చూడాలని టి.డి జనార్ధన్ కి కోరారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన టి డి జనార్ధన్ త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# దేశంలో పెరుగుతున్న జిహాదిల ప్రణాళికాబద్ధమైన కుట్రలకు వ్యతిరేకంగా ర్యాలీ, ధర్నా

**కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పణ.**
**పెద్ద సంఖ్యలో పాల్గొన్న వీహెచ్పీ, బజరంగ్దళ్ కార్యకర్తలు.**

ఒంగోలు, ఇదినిజం ప్రతినిధి. దేశంలో పెరుగుతున్న ముస్లింల జిహాది, వికృత మానసిక ప్రవృత్తి, అక్రమ



ఆక్రమణలు మరియు ప్రణాళిక బద్ధమైన కుట్రలకు వ్యతిరేకంగా విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కేశవ స్వామి పేటలోని ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం వద్ద నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రకాశం భవనం వరకు జిహాదీల ఉన్మాద చేష్టలకు బలవుతున్న హిందూ ఆడబిడ్డల రక్షణకు చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ... ర్యాలీ నిర్వహించారు. ప్రకాశం భవనం వద్ద గల అశోక స్థూపం వద్ద మానవహారంగా ఏర్పడి ఇటీవల టిసిఎస్ నాసిక్లో వెలుగు చూసిన లవ్ జిహాద్ ఘటనలు, హిందూ యువతులపై శారీరక వేధింపులు మరియు బలవంతపు మతమార్పిడికి గురి చేస్తున్న ఘటనలు, ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల లో జిహాది భావనలు కలిగిన ముస్లిం వైద్యుల భాగస్వామ్యం, దేశంలో అటవీ భూములు, ప్రభుత్వ భూములు, రైల్వే శాఖ మరియు సైన్యానికి చెందిన రక్షిత భూములను ఆక్రమించడం తద్వారా జాతీయ భద్రతకు ముప్పువాటిల్లేలా చేస్తున్న జిహాదీ మూకలను అరికట్టాలని, ఆహారాన్ని కలుషితం చేయడం, ముస్లింలు తమ సంఖ్య ఎక్కువగా ఉన్నచోట హిందువులు గిరిజనులు అల్ప సంఖ్యాక కుటుంబాలను వేధింపులకు గురిచేస్తూ వారిని ఆయా ప్రదేశాల నుండి వలస వెళ్లేలా చేస్తున్నారని, ఇటువంటి దేశ వ్యతిరేక, రక్షణ, జాతీయ భద్రతకు సవాలుగా నిలుస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని మరియు ప్రభుత్వ మరియు బహిరంగ భూముల్లో జరిగిన అక్రమ ఆక్రమణలను తొలగించాలని, బలవంతపు మత మార్పిడి వంటి చర్యలను అరికట్టాలని, కఠినమైన చట్టాల ఏర్పాటు కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం పౌర సమాచార అధికారి రవిబాబు ద్వారా జిల్లా కలెక్టర్ రాజబాబు మరియు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ సంయోజక్ తిమ్మిరి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఈమని బలరాం, సోమ సుబ్బారావు, బజరంగ్దళ్ రామకృష్ణ, ఇనమనమెళ్ళూరి సీతారామయ్య, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, సాదు శ్రీనివాస గుప్తా, రామానుజ పెరుమాళ్, బోయపాటి రవి, పసుమర్తి వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి హరిబాబు, జంధ్యం రాధారమణ గుప్తా, ధనిశెట్టి రాము, సెగ్గెం శ్రీనివాసరావు, దేవ కుమారి, మక్కపాటి వెంకటేశ్వర్లు, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

# జలధార -- జలహారతి కార్యక్రమం ఘనంగా నిర్వహణ

బాపట్ల, 18 ఏప్రిల్,ఇదినిజం ప్రతినిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, బాపట్ల జిల్లా కలెక్టర్ ఃఉ జిల్లా మేజిస్ట్రేట్ వి. వినోద్ కుమార్, ఐఏఎస్ ఆదేశాల ప్రకారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముత్తాయపాలెంలో "స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర (ాూాూ)" కార్యక్రమంలో భాగంగా "జలధార -- జలహారతి" కార్యక్రమం శనివారం నిర్వహించబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గురజాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా సమీపంలోని నీటి వనరుల పరిసరాలను శుభ్రపరిచే పనులు చేపట్టడంతో పాటు, భూగర్భ జలాల నిల్వ పెంపు కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా సహోపాధ్యాయులు, స్థానిక ప్రజలు కలిసి "ాూాూ ప్రతిజ్ఞ" చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన ప్రధానోపాధ్యాయుడు గురజాల శ్రీనివాసరావు, నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు వర్షపు నీటి నిల్వ (ఋఱఅఞ్వవీ ఋతీజవర్‌ఱఅగ్ర), నీటి వృథా నియంత్రణ వంటి చర్యలను ప్రజలు ఆచరణలో పెట్టాలని సూచించారు. "జలధార -- జలహారతి" కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రతి ఇంటిలో వర్షపు నీటి నిల్వ విధానాలను అమలు చేయడం ద్వారా భూగర్భ జలాల స్థాయిని పెంపొందించవచ్చని పేర్కొన్నారు. గ్రామ పరిధిలోని చెరువులు, కాలువలు మరియు ఇతర నీటి వనరులను శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మంచినీటి పంపుకు అనుబంధంగా ఇంకుడు గుంటను నిర్మించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాని కమిటీ చైర్పర్సన్ కర్రీ అరుణ, బి. విజయలక్ష్మి, సిహెచ్ రమాదేవి, డి. వందనకుమారి, విద్యార్థులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



ఇదినిజం ప్రతినిధి విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీకనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మహిళా సాధికారతపై తన అభిప్రాయాలను వెల్లడించారు. మహిళా బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందితే మహిళలకు రాజకీయంగా మరింత బలం చేకూరేదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. శనివారం మంత్రి పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి కి ఆలయ ఈవో వీకే శీనా నాయక్ స్వాగతం పలకగా ఆలయ పండితులు ఆశీర్వచనాలు అందించి ప్రత్యేక పూజలు అనంతరం ప్రసాదం అందజేశారు. అనంతరం మంత్రి కొలుసు పార్ధ సారథి మీడియాతో మాట్లాడుతూ... తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోబిలాషులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సాధికారత దిశగా మహిళా బిల్లు కీలకమని, అది ఆమోదం పొందుతుందని ఆశించామని చెప్పారు. ఆ బిల్లు ఆమోదం పొందితే తన పుట్టినరోజు మరింత ఆనందంగా ఉండేదని అభిప్రాయపడ్డారు.

అయితే కూటమి నాయకత్వంలో ఆ బిల్లు ఆమోదం పొందకపోవడం బాధాకరమని మంత్రి పేర్కొన్నారు.

మహిళల రాజకీయ సాధికారతకు అడ్డంకులు కలగడం సమంజసం కాదని అన్నారు. మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళల అభివృద్ధి, సాధికారతకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

# కొండపల్లి బొమ్మల పండగ..అద్భుతం.. ఆనంద అంబరం

- కొండపల్లి బొమ్మల ఖ్యాతిని ఖండాంతరాలకు చేర్చే గొప్ప ప్రయత్నం
- ఏటా ఏప్రిల్ 18 నుంచి మూడు రోజుల పాటు కార్యక్రమాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్
- కొండపల్లి కొండల గాలి తాకి.. కళగా మారిన పొణికి ముక్క..





ఇదినిజం ప్రతినిధి విజయవాడ:హస్తకళాకారుని చేతిలో జీవం పోసుకొని రంగుల పూదోటలో విహరించిన మన అందాల బొమ్మ దేశం దాటి ప్రపంచం చూసి పులకించాలనే లక్ష్యంతో మన గర్వం మరింత ఎత్తుకు చేరాలనే ఆకాంక్షతో రాష్ట్ర పర్యాటక శాఖ, జిల్లా పర్యాటక ప్రాధికార సంస్థ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం కొండపల్లి ఎక్స్‌పీరియన్స్ సెంటర్ వద్ద కొండపల్లి బొమ్మల పండగ వైభవంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్.. కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు.. స్థానిక నేతలు, అధికారులతో కలిసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎక్కడాలేని విధంగా ఏర్పాటు చేసిన కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్‌సెంటర్‌తో పాటు కొండపల్లి బొమ్మలు, తోలుబొమ్మలు, కీలుబొమ్మల స్టాళ్లను సందర్శించి.. కళాకారులతో మాట కలిపి ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని మన ఘనమైన 400 ఏళ్ల చరిత్ర కలిగిన కొండపల్లి బొమ్మల వారసత్వ సంపదను కాపాడుకుంటూ భావితరాలకు వెలకట్టలేని బహుమతిగా అందించాలనే ఉద్దేశంతో ఇది మొదలు ఈ పండగను ఏటా నిర్వహించనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో హస్తకళల అభివృద్ధికి, హస్తకళాకారుల సంక్షేమానికి కృషిచేస్తున్నామన్నారు. మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడి, కళను ప్రపంచ వ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో, ఐక్యంగా కళాకారుల సంక్షేమానికి బాటలు వేయాలనే సంకల్పంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 19న 200-300 మంది కళాకారులతో మెగా కార్నివాల్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పది మందికి ఒక్కొక్కరికి రూ. 50 వేలు ప్రోత్సాహం: శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కొండపల్లి బొమ్మల కళాకారులకు, కళాభిమానులకు ప్రపంచ వారసత్వ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తెలిపారు. కొండపల్లి ఖిల్లా.. మన చారిత్రక ఔన్నత్యానికి, శౌర్యానికి ప్రతీక అని, అదేవిధంగా కొండపల్లి బొమ్మ సంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ఈ రెండింటినీ కాపాడుకోవాలనే గొప్ప సంకల్పంలో భాగంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి, కళాప్రియుల అభిరుచులకు తగిన విధంగా కళను కొత్త పుంతలు తొక్కించేందుకు ప్రయత్నిస్తున్నామని, వినూత్నంగా బొమ్మల డిజైన్లు రూపొందించిన కళాకారుల్లో టాప్-10 మందిని ఎంపికచేసి వచ్చే ఏడాది ఉత్సవాల్లో ఒక్కొక్కరికి రూ. 50 వేలు చొప్పున బహుమతిగా అందించనున్నట్లు తెలిపారు. కొండపల్లి ఖిల్లాను పర్యాటకంగా అభివృద్ధికి కృషిచేస్తున్నామని, త్వరలో లేజర్ షో ప్రారంభమవుతుందని, అదేవిధంగా నడకదారితో పాటు ప్రత్యామ్నాయ రహదారి అభివృద్ధిపై దృష్టిసారిస్తున్నట్లు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. కార్పొరేట్ సంస్థల సహాయ సహకారాలను కూడా తీసుకొని అభివృద్ధికి కృషిచేయనున్నట్లు వెల్లడించారు. కొండపల్లి బొమ్మల పండగ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కొండపల్లి బొమ్మల కళాకారులకు గౌరవం కల్పించి, వారు అన్నివిధాలా అభివృద్ధి పథంలో పయనించేందుకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ఇందులో భాగస్వాములవుతున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో జెడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జునరావు తదితరులు పాల్గొని కళలు, కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి పర్యాటక రంగ అభివృద్ధికి తద్వారా ఉపాధి సృష్టికి తీసుకుంటున్న చర్యలను తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రామ్మోహనరావు (గాంధీ), కొండపల్లి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ ఛైర్మన్ సూర్యప్రకాశ్, సొసైటీ ప్రతినిధులు, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, రీజనల్ డైరెక్టర్ వైవీ ప్రసన్న, డీఈవో ఎల్.చంద్రకళ, జిల్లా యువజన సంక్షేమ అధికారి డా. కొల్లేటి రమేష్, మెప్మా పీడీ మురళీకృష్ణ, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.



# బడి పిలుస్తుంది.. పిల్లలందరు బడిలో ఉండాలి

- బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పిద్దాం.. బంగారు భవితకు బాటలు వేద్దాం
- విద్యా ఫలాలు అందించి ఉన్నతంగా తీర్చిదిద్దుదాం
- ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఇదినిజం ప్రతినిదితి విజయవాడ:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. విద్యా శాఖ, సమగ్రశిక్ష అధికారులతో కలిసి బడి పిలుస్తుంది.. ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. శనివారం కొండపల్లిలో కొండపల్లి బొమ్మల పండగ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి బడి ఈడు పిల్లవాడు తప్పనిసరిగా పాఠశాలలో చేరి విద్యను అభ్యసించాలన్నారు. ఇందుకు తగిన సహాయసహకారాలు అందించాలని విద్యాశాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పాఠశాలల్లో మౌలిక వసతులు, నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపించి, వారి భవిష్యత్తును బలంగా నిర్మించాలన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ జరుగుతోందని.. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మన ప్రభుత్వ బడి ప్రత్యేకతలపై ర్యాలీలు తదితరాల ద్వారా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర వంటి కార్యక్రమాలతో పాటు అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో ఉచిత విద్యాబోధన లభిస్తుందన్నారు. స్మార్ట్ టీవీలు, ఐఎఫ్‌పీల ద్వారా పూర్తిస్థాయిలో డిజిటల్ విద్యాబోధన లభిస్తుందని వివరించారు. విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు ప్రభుత్వ కార్యక్రమాలను, కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్.రమేష్‌బాబు, సెక్టోరియల్ అధికారులు ఏవీవీ ప్రసాదబాబు, ఎస్.అశోక్‌బాబు, బి.విశ్వభారతి, సీహెచ్ శిరీషారాణి, ఎంఈవో పుష్పలత, సీఆర్‌పీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21 న వాహనాల బహిరంగ వేలం-డీటీసీ యం పురేంద్ర.



ఇదినిజం ప్రతినిది విజయవాడ, ఏప్రిల్18: రికార్డులు లేకుండా తిరుగుతూ పట్టుబడ్డ వాహనాలను ఈ నెల 21న బహిరంగ వేలం వెయ్యనున్నట్లు డీటీసీ యం పురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక బందరు రోడ్డులోని డీటీసీ కార్యాలయం నుండి శనివారంనాడు ఒక పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా డీటీసీ యం పురేంద్ర మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వాహన తనిఖీల్లో రికార్డులు లేకుండా పట్టుబడ్డ వాహనాలను సీజ్ చెయ్యడం జరిగిందని, సీజ్ చేసిన వాహనాలకు నోటీసులు ఇచ్చిన కూడా యజమానులు ఎవ్వరు రాకపోవడంతో ఈనెల 21న సీజ్ చేసిన వాహనాలను బహిరంగ వేలం వెయ్యనున్నట్లు డీటీసీ యం పురేంద్ర తెలిపారు. ఈ నెల 21న ఉదయం 10 గం,, ల నుండి విద్యాదరపురం ఆర్టీసీ డిపో నందు వేలం నిర్వహించబడునని ఆయన తెలిపారు. మోటార్ సైకిల్ --1,, కార్లు 1, మ్యాక్సీ క్యాబ్ 1, గుడ్స్ వాహనాలు 5, ఆటో రిక్షాలు 9, వేలంలో ఉన్నాయని, మొత్తం 17 వాహనాలన్నారు. వాహనాల వేలంనకు ముందు ధరావత్తు సొమ్ముగా ఐదు వేల రూపాయిలు నగదును చెల్లించి గుర్తింపు కార్డుల ఫోటో స్టాట్ కాపీని ఇవ్వాలన్నారు. వేలంలో వాహనాలను పాడుకున్న రోజే మొత్తం సొమ్మును చెల్లించాలన్నారు. అదేరోజు చెల్లించని యెడల ధరావత్తు సొమ్ముగా చెల్లించిన ఐదు వేల రూపాయలను తిరిగి ఇవ్వబడదని, అదే వాహనాన్ని మరల తిరిగి వేలం నిర్వహించడం జరుగుతుందని డీటీసీ తెలిపారు. వేలంలో పాడుకున్న వాహనాలకు జివిస్టి పన్నును చెల్లించి వాటి రశీదును డీటీసీ కార్యాలయంలో అందజేయాలన్నారు. బహిరంగ వేలంలో ఉన్న వాహనాలకు యజమానులు గాని సంబందిత ఫైనాన్షియల్స్ గాని ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయ లను వాహనాల వేలంనకు ముందు రోజులోపు డీటీసీ కార్యాల యంలో సంబంధిత అధికారులను సంప్రదించి చెల్లించవచ్చున్నారు.

# ప్రకృతి ఒడిలో పరవశించిన పాలకులు బొమ్మల మేళాలో భాగంగా కొండపల్లి ఖిల్లాపైకి ట్రెక్కింగ్ పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ




ఇదినిజం ప్రతినిది.మైలవరం: (కొండపల్లి) ప్రకృతి ఒడిలో పాలకులు పరవశించారు. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండపల్లిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బొమ్మల మేళాలో భాగంగా శనివారం ఉదయం కొండపల్లి ఖిల్లా పైకి మెట్ల మార్గం ద్వారా హెరిటేజ్ ట్రెక్కింగ్ నిర్వహించారు. కొండపల్లి ఖిల్లాపైకి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ట్రెక్కింగ్ చేశారు. ఖిల్లా రోడ్డు నుంచి మెట్ల మార్గం గుండా అటవీ ప్రాంతంలో ఎత్తయిన కొండను అధిరోహించారు. 56 ఏళ్ల వయస్సులో నడుముకు రోప్ కట్టుకుని కొండను ఎక్కి, దిగారు. జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. జై అమరావతి అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ అమరావతి రాజధాని ప్రాంతంలో చారిత్రాత్మక కొండపల్లి ఖిల్లా ఉత్తమమైన ట్రెక్కింగ్ ప్రదేశమన్నారు. ఇది ప్రకృతి సౌందర్యం, కొండలు మరియు పాత కోట శిథిలాలతో సాహసికులకు అద్భుతమైన మధురానుభూతిని ఇస్తుందన్నారు. ప్రకృతి రమణీయ ప్రదేశాలలో సుదీర్ఘమైన, శ్రమతో కూడిన నడకతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తుందన్నారు. ప్రకృతిని ఆస్వాదించడానికి ఒక గొప్ప సాహస యాత్ర అని, చరిత్రకారులకు, సాహస యాత్రికులకు మరపురాని జ్ఞాపకాలను మిగుల్చుతుందన్నారు.

**కొండపల్లి కోటను నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం.**

గత ఐదేళ్లు పాలించిన వైసీపీ ప్రభుత్వం కొండపల్లి కోటను దీని అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. 2014-19 మధ్య కాలంలో సీఎం చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ప్రభుత్వ హయంలో కొండపల్లి కోటకు పూర్వవైభవం తెచ్చేదిశగా అడుగులు వేశారన్నారు. రూ. 6 కోట్లు వెచ్చించి లేజర్ షో ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వంలో రూ. 10 లక్షల శాసనసభ్యుని నిధులు మంజూరు చేసి ఖిల్లాపై అభివృద్ధి పనులు చేశామన్నారు.

**కూటమి ప్రభుత్వంలో కొండపల్లి కోటకు పూర్వవైభవం.**

మళ్ళీ కూటమి ప్రభుత్వ హయాంలో పర్యాటకంగా అభివృద్ధితో పాటు కొండపల్లి కోట, ఖిల్లా వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు కృషి జరుగుతోందన్నారు. దీన్ని పర్యాటక కేంద్ర ంగా సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కొండపల్లి కోట చరిత్రను, ప్రాముఖ్యతను వివరించారు. ఇక్కడ మరోసారి డిఆర్సి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. అటవీ, పురావస్తు, పర్యాటక శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. నడకదారి మెట్ల మార్గం అభివృద్ధి చేస్తామన్నారు.

# ఒంటరితనంలోని సుఖం:



టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ల డైలమా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ప్రస్తుతం కొందరు అగ్ర హీరోల పెళ్లి విషయం నిరంతరం చర్చనీయాంశంగా మారుతోంది. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ప్రస్తుతం కొందరు అగ్ర హీరోల పెళ్లి విషయం నిరంతరం చర్చనీయాంశంగా మారుతోంది. వయసు పెరుగుతున్నా.. కెరీర్ పరంగా అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తున్నా.. వివాహ బంధం వైపు అడుగులు వేయడానికి మాత్రం వారు విముఖత చూపుతున్నారు. ఒకరు 45 ఏళ్ల మార్కును దాటినా.. మరొకరు 35 ఏళ్ల పైబడిన వయసులో ఉన్నా.. ఇప్పటికీ -సోలో లైఫే సో బెటర్- అంటూ బ్యాచిలర్ జీవితాన్ని ఆస్వాధించడం అభిమానులను ఆశ్చర్యాన్ని కలిగిస్తుండగా తల్లిదండ్రులు బంధు మిత్రులను మాత్రం ఆందోళనకు గురి చేస్తోంది. ఈ క్రమంలో --ఒంటరిగా ఉండటంలో ఉన్న సుఖం మరెందులోనూ లేదు-- అనే ధోరణిలో వారు ఉండటం చర్చకు దారితీస్తోంది. ఈ స్టార్ హీరోల కుటుంబ సభ్యులు మాత్రం వారి వివాహం గురించి తీవ్రంగా బెంగ పెట్టుకున్నారు. ఇంట్లో వాళ్లు ఎంతగా పోరుతున్నా, సంబంధాలు చూస్తున్నా ఈ బ్యాచిలర్లు మాత్రం ఏదో ఒక సాకుతో కాలయాపన చేస్తున్నారనే వాదన వినిపిస్తోంది. ఒకప్పుడు పెళ్లి అంటే ఇరవైలలోనే జరిగిపోయేది.. కానీ నేటితరం నటులు తమ వ్యక్తిగత స్వేచ్ఛకు, కెరీర్ ఎదుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యత వల్ల వివాహం అనేది జాబితాలో చివరి అంకానికి చేరుతోంది. అయితే సంప్రదాయ కుటుంబ విలువలను నమ్మే పెద్దలు మాత్రం సరైన సమయంలో పెళ్లి జరగకపోతే వంశాభివృద్ధికి.. కుటుంబ వ్యవస్థకు ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన చెందుతున్నారు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. వయసు ముదిరిన తర్వాత వివాహం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య , మానసిక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా వైవాహిక జీవితంలో సంతానలేమి వంటి సమస్యలు లేదా భాగస్వామితో సర్దుబాటు చేసుకునే విషయంలో ఇబ్బందులు ఎదురవ్వచ్చు. డబ్బు, కీర్తి ప్రతిష్టలు ఎన్ని ఉన్నా సమయానికి జరగాల్సిన ముచ్చట జరగకపోతే ఆ తర్వాత వచ్చే ఫలితాలు ఆగమ్యగోచరంగా మారుతాయని పెద్దలు హెచ్చరిస్తుంటారు. కేవలం కెరీర్ లోని బిజీ వల్లనో లేదా ఒంటరితనాన్ని అలవాటు చేసుకోవడం వల్లనో పెళ్లిని వాయిదా వేయడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అభిమానుల కోణం నుండి చూస్తే.. తమ అభిమాన హీరోలు ఓ ఇంటివారై.. ముద్దులొలికే పిల్లలతో సంతోషంగా ఉండాలని వారు కోరుకుంటున్నారు. ప్రస్తుత పెళ్లిళ్ల సీజన్ దేశవ్యాప్తంగా జోరెక్కిన తరుణంలో ఈ ఇద్దరు మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్లు కూడా ఒక నిర్ణయానికి వచ్చి శుభవార్త చెబితే బాగుంటుందని ఆశిస్తున్నారు. వెండితెరపై ప్రేమకథలతో మెప్పించే వీరు నిజ జీవితంలో కూడా ఒక తోడును వెతుక్కుని వైవాహిక బంధంలోకి అడుగుపెట్టాలని సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తులు నిరంతరం వెల్లువెత్తుతున్నాయి.

## అసలు విషయం

### రివీల్ చేసిన యష్.. 'టాక్సిక్' అంటే ఇదే..!




కన్నడ సూపర్ స్టార్ యష్ హీరోగా, గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. జూన్ 4, 2026న విడుదల కానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. కేవలం కన్నడలోనే కాకుండా, పాన్ ఇండియా స్థాయిలో ప్రకంపనలు సృష్టించేందుకు ఈ మూవీ రెడీ అవుతోంది.?లాస్ వెగాస్‌లో జరిగిన 'సినిమాకాన్ 2026'లో యష్ ఈ సినిమా ప్లాట్ కి సంబంధించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నాడు. పోర్చుగీస్ పాలనలో ఉన్న స్వాతంత్ర్య కాలం నాటి గోవా నేపథ్యంలో సాగే తండ్రీకొడుకుల రివెంజ్ డ్రామాగా ఇది రూపొందుతోంది. ఇది అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తోంది.?ఈ చిత్రంలో కియారా అద్వానీ, నయనతార, హుమా ఖురేషి, టోవినో థామస్ వంటి స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రవి బస్రూర్, తనిష్క్ బాగ్చీ మరియు ఫహీమ్ అబ్దుల్లా సంగీతం అందిస్తున్న ఈ చిత్రం, భారీ అంచనాలతో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది.

### 'వారణాసి' షూటింగ్ పై లేటెస్ట్ అప్డేట్..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'వారణాసి'. గత నెల రోజులుగా హైదరాబాద్‌లో ఈ సినిమాకు సంబంధించిన కీలకమైన షెడ్యూల్ జరుగుతోంది. ప్రస్తుతం ఒక ప్రత్యేక సెట్‌లో టాప్ కొరియోగ్రాఫర్ బోస్కో మార్టిన్ నేతృత్వంలో మహేష్ బాబుపై ఒక అద్భుతమైన సాంగ్ చిత్రీకరిస్తున్నారు. ప్రధాన నటీనటులపై కీలక సన్నివేశాల చిత్రీకరణ ఇప్పటికే పూర్తయింది. ఈ పాట పూర్తయిన వెంటనే చిత్ర యూనిట్ మే నెలలో సమ్మర్ బ్రేక్ తీసుకోనుంది. పెరుగుతున్న ఎండల దృష్ట్యా మహేష్ బాబు మరియు రాజమౌళి తమ కుటుంబాలతో కలిసి విదేశాలకు వెళ్లనున్నారు. ఈ చిన్న విరామం తర్వాత, జూన్ నుండి షూటింగ్ మళ్ళీ ప్రారంభం కానుంది. రాజమౌళి ఆగస్టు నాటికి షూటింగ్



మొత్తం పూర్తి చేయాలని పక్కా ప్లాన్‌తో ఉన్నాడు. ఆ తర్వాత పోస్ట్-ప్రొడక్షన్ పనుల కోసం ఎక్కువ సమయం కేటాయించనున్నారు.

### బాలీ రిసార్టులో -రాజా సాబ్- బ్యూటీ..

మన బీచ్‌లేవీ నచ్చవెందుకు? తెలుగు చిత్రసీమలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన హీరోయిన్ మాళవిక మోహనన్ తన తాజా సోషల్ మీడియా పోస్టులతో కుర్రకారును ఆక ట్టుకుంటోంది. తెలుగు చిత్రసీమలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన హీరోయిన్ మాళవిక మోహనన్ తన తాజా సోషల్ మీడియా పోస్టులతో కుర్రకారును ఆకట్టుకుంటోంది. అందమైన బులుగు రంగు సముద్రం, బీచ్ అంచున వేలాడుతున్నట్టుగా ఉన్న రిసార్టులలో ఈ భామ ప్రకృతిని ఆస్వాధిస్తూ కనిపిస్తోంది. ముఖ్యంగా బాలీలోని లగ్జరీ రిసార్టులకు ప్రమోషన్ చేస్తూ మాళవిక షేర్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. వరుస చిత్రాలతో బిజీగా ఉన్న ఈ బ్యూటీ.. షూటింగ్ విరామాల్లో విదేశీ తీర ప్రాంతాల్లో సేదతీరుతూ తన ఫాలోవర్లకు కొత్త ట్రావెల్ గోల్స్ ఇస్తోంది. టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ల డైలమా సినిమా ఫలితాల విషయానికొస్తే, ఈ భామకు ఇటీవల కాలం పెద్దగా కలిసి రావడం లేదనే చెప్పాలి. సూర్య సరసన నటించిన -కంగువ- వంటి భారీ బడ్జెట్ చిత్రం ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. ఇక ప్రభాస్ సరసన నటించిన -రాజా సాబ్- కూడా ఊహించని విధంగా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచింది. సాధారణంగా అగ్ర హీరోల సరసన నటించిన సినిమాలు ఫ్లాప్ అయితే హీరోయిన్లు బెంగ పెట్టుకుంటారు.. కానీ ఈ ప్రభాస్ బ్యూటీ మాత్రం గెలుపోటములతో సంబంధం లేకుండా జీవితాన్ని నచ్చినట్టు ఆస్వాధిస్తూ ముందుకు సాగుతోంది.ప్రస్తుతం మాళవిక తన తదుపరి ప్రాజెక్టులపై గట్టి



ఆశలే పెట్టుకుంది. కార్తీ సరసన నటిస్తున్న -సర్దార్ 2- ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఈ యాక్షన్ డ్రామా తన కెరీర్‌కు మళ్లీ ఊపునిస్తుందని భావిస్తోంది.

### ప్రభాస్ తర్వాత ఈ హీరో ఒక్కడికే ఆ ఛాన్స్!



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ప్రస్తుతం పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ తర్వాత ఆ స్థాయి భారీ ప్రాజెక్టులతో.. పక్కా ప్రణాళికతో దూసుకుపోతున్న ఏకైక హీరోగా రణబీర్ కపూర్ నిలుస్తున్నారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ప్రస్తుతం పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ తర్వాత ఆ స్థాయి భారీ ప్రాజెక్టులతో.. పక్కా ప్రణాళికతో దూసుకుపోతున్న ఏకైక హీరోగా రణబీర్ కపూర్ నిలుస్తున్నారు. రణబీర్ ప్రస్తుతం నటిస్తున్న ఐదు చిత్రాలను పరిశీలిస్తే..ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా అత్యంత వైవిధ్యమైన కంటెంట్ తో రూపొందుతున్నాయి. నటుడిగా తనలోని భిన్న కోణాలను ఆవిష్కరించుకునేందుకు అతడు సిద్ధమవుతున్న తీరు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా ఆదిత్య ధర్ దర్శకత్వంలో వస్తున్న -లవ్ అండ్ వార్- చిత్రంలో రణబీర్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారనే వార్త సినిమాపై అంచనాలను పెంచేసింది.టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ల డైలమా మరోవైపు నితీష్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న -రామాయణం- చిత్రం ఇందుకు పూర్తి భిన్నమైనది. ఇందులో రణబీర్ పరమ పవిత్రమైన, ఆదర్శవంతమైన శ్రీరాముడి పాత్రలో నటిస్తున్నారు. ఈ ఏడాది దీపావళికి రామాయణం మొదటి భాగం.. వచ్చే ఏడాది దీపావళికి రెండో భాగం విడుదల కానున్నాయి. విశేషం ఏమిటంటే.. ఈ రెండు ఆధ్యాత్మిక చిత్రాల మధ్యలో జనవరి చివరి వారంలో నెగెటివ్ షేడ్ ఉన్న -లవ్ అండ్ వార్- విడుదల కానుంది. ఒకే సమయంలో ఆదర్శప్రాయమైన దైవ సమానమైన పాత్రలోనూ... రాక్షస ప్రవృత్తి ఉన్న పాత్రలోనూ కనిపించడం రణబీర్ తీసుకున్న అతిపెద్ద సవాలుగా భావించవచ్చు.మన బీచ్‌లేవీ నచ్చవెందుకు? కేవలం ఇవే కాకుండా.. రణబీర్ తదుపరి చిత్రాల ఎంపిక కూడా ఉత్కంఠను కలిగిస్తోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న -యానిమల్ పార్క్- (యానిమల్ సీక్వెల్) 2028లో విడుదల కానుంది. ఇది ఒక పక్కా సోషల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను రక్తి కట్టించనుంది. ఆ తర్వాత సోషియో-ఫాంటసీ జోనర్‌లో -బ్రహ్మాస్త్ర పార్ట్ 2స- రాబోతోంది. ఇలా వరుసగా ఐదు చిత్రాల్లో ఐదు విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలను పోషిస్తూ.. రణబీర్ తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఒకే తరం ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతిని అందించడమే అతడి లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే ఒక పాత్రలో శ్రీరాముడిగా చూసిన ప్రేక్షకులే.. మరో సినిమాలో మరో పాత్రలో నెగెటివ్ షేడ్స్‌లో చూడగలరా? అనే సందేహాలు కొందరిలో వ్యక్తమవుతున్నాయి. పరిణతి చెందని ఒక సెక్షన్ రాముడిగా చూసిన తర్వాత అతడిని రాక్షసుడిగా చూడలేమని వాదిస్తున్నా.. మెజారిటీ సినీ విశ్లేషకులు మాత్రం నటుడు ఎల్లపుడూ అన్ని రకాల పాత్రల్లోనూ మెప్పించాలని అభిప్రాయపడుతున్నారు. పాత్రకు, నటుడికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అర్థం చేసుకునే స్థాయికి నేటి ప్రేక్షకులు చేరుకున్నారని విశ్లేషిస్తున్నారు. రణబీర్ ప్రతి ఎంపికా అతడిలోని నటనా వైవిధ్యాన్ని నిరూపించడానికి ఒక గొప్ప వేదిక. ఈ క్రమంలో రణబీర్ కపూర్ భారతీయ దిగ్గజ నటుల బాటలో నడుస్తున్నారని చెప్పవచ్చు. గతంలో నవరస నటసార్వభౌముడు ఎన్టీఆర్ వంటి వారు ఒకే సినిమాలో హీరోగానూ, విలన్‌గానూ నటించి మెప్పించారు. ఒకే చిత్రంలో నాలుగైదు పాత్రల్లో నటించిన ఘనత లెజెండరీ ఎన్టీఆర్ కి ఉంది. జానపద, పౌరాణిక చిత్రాల్లో రాముడిగా అలరించి, అదే సమయంలో రావణుడిగా, దుర్యోధనుడిగాను అదరగొట్టిన ఘనత అన్నగారిది. నేటితరం హీరోలు కూడా అదే స్ఫూర్తితో అన్ని రకాల పాత్రలను పోషించి బాక్సాఫీస్ వద్ద తమ సత్తా చాటాల్సి ఉంటుంది. రణబీర్ కపూర్ ఎంచుకున్న ఈ మార్గం అతడిని భారతీయ చిత్ర పరిశ్రమలో బిగ్గెస్ట్ కాంపిటీటర్‌గా నిలబెడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.



Printed, Published & Owned by Madala Venkata Seshagiri, Printed at M/S Bhanuprakash Power Printers, H.N. 4-9309, Osmansahebpet, Nellore - 524002
and Published from H.No. 20-11, Flat No 306, 3rd Floor, Nalanda Apartments, Tekkemitta, Nellore - 524003,
Editor, Mandala Venkata Seshagiri, RNI Regd. No : APTEL/2012/45871, Ph: 0861-2322688, Cell: 93980 90609, idinijamdaily@gmail.com